# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020. (T.S.) INDIA. Ph.: 040-27624030/31, 29704032

# దెబోరా స్వరం

సంపుటి : 11 సంచిక : 6 నవంబరు - డిసెంబరు 2018 విడి ప్రతి వెల రూ. 5/-


సంపాదకీయం

## క్రిస్మస్ - ప్రేమ, సంతోషము, సమాధానము, నిరీక్షణ



జాయ్ చెరియన్

**సంపాదకురాలి కలమునుండి...**

'దెబోరాస్వరం' పాఠకులకందరికి క్రీస్తు నామములో క్రిస్మస్ శుభములు.

క్రిస్మస్ అనగా యేసుప్రభువుయొక్క మొదటి రాకడ. విశ్వాసులమైన మనము రెండవ రాకడ కొరకు సిద్ధపడుతున్నాము గాని మొదటి రాకడ గూర్చి ఇంకా అనేకులకు తెలియదు. పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చాడనే వార్త నమ్మదగినది, పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదని (1 తిమోతి 1:15) పౌలు భక్తుడు అంటున్నాడు. తండ్రియైన దేవుడు ప్రజలను వారి పాపములనుండి విడిపించుటకు యేసుక్రీస్తును ఈ లోకమునకు పంపాడు. యేసు నామముద్వారా స్వస్థత, విడుదల, రక్షణ కలుగుతుందని పరిశుద్ధగ్రంథము చాటిస్తుంది. దానిని మనము నమ్మి పొందాము. ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసి ఏలాగు తప్పించుకొంటాము? అని పౌలు భక్తుడు ప్రశ్నిస్తున్నాడు.

క్రిస్మస్ అంటే సంబరాలు, సంతోషంతో గడిపే సమయాలు మాత్రమే కాదు. యేసు జననమునుగూర్చి ప్రకటించుటకూడా క్రిస్మస్‌లో భాగమే. అనేకులు క్రిస్మస్ పండుగ ఆచరిస్తారు గాని యేసుప్రభువు వచ్చిన కారణం మరచిపోతారు. యేసుక్రీస్తు ఈ లోకానికి నరావతారిగా వచ్చి తండ్రికి విధేయత చూపి తన ప్రాణాన్ని విమోచన క్రయధనంగా అర్పించాడు. ఈ పండుగను అందరూ జరుపుకుంటారు. యేసుక్రీస్తు జననం యావత్ ప్రపంచం జరుపుకొంటుంది. యేసుక్రీస్తు అందరికి ప్రభువు.

నన్ను ఈ మార్గంలోకి ఆకర్షించింది కేవలం యేసుయొక్క ప్రేమ అని చెప్పగలను. యేసు చెప్పిన మాటలు ఈ ప్రపంచంలో ఎవరూ చెప్పలేదు. ఆ మాటలే నన్ను ఆకట్టుకొన్నవి. నేను గొప్ప దైవజనుని కుటుంబములో జన్మించినా నేను అంత సునాయసంగా ఈ మార్గంలోకి రాలేదు. చదువు, జ్ఞానము, సంస్కారము పెరుగుతున్నకొలది ఇదంతా మిథ్య అనుకున్నాను. కాని ఇది సత్యము. నేనే మార్గము సత్యము, జీవము; నేనే లోకమునకు వెలుగు; పునరుత్థానము జీవము నేనే; పరలోకమునుండి దిగివచ్చిన జీవాహారము నేనే; అని ప్రభువే పలికాడు. నేను ఇవి చదివినప్పుడు నాలో ఆత్మకార్యము జరిగింది. ఈ ప్రపంచానికి సరిపోయే దేవుడు ప్రభువు తప్ప మరొకరు లేరని నేను గ్రహించాను.

నేను రక్షణ పొందాలని నా తల్లి రేచెల్ మాథ్యూగారు అనేక సంవత్సరాలు నాకొరకు ప్రార్థించింది. కాలేజి రోజుల్లో నాకు మొండితనము ఎక్కువగా ఉండేది. కాని తలిదండ్రుల ప్రార్థనద్వారా దేవుడు నా జీవితాన్ని మలిచాడు. ప్రభువు నన్ను పిలిచి పరిచర్య అప్పగించి చిన్న బిడ్డలు, వృద్ధులు, ఆనాథలు, పేద సేవకులు, అన్యులకు విస్తారమైన పరిచర్య చేయుటకు కృపచూపాడు. అది కేవలము యేసు శక్తి అని ఒప్పుకొంటున్నాను. ఆనాడు మరియ - ఇది నాకేలాగు జరుగును అన్నప్పుడు గబ్రియేలు దూత - సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు కుమారుడు సర్వోన్నతుడని అనబడునంటాడు. గొప్ప దేవుడు, ప్రభువుకు తల్లిగా మారుటకు ఒక కన్యకకు ఏలాగు సంభవించింది? అది పరిశుద్ధాత్మద్వారా జరిగింది. ఇవన్నీ పరిశుద్ధ గ్రంథంలో ఉన్న సత్యాలు. అనుభవిస్తేనే మనకు తెలుస్తుంది.

ఈ రోజు నీవు ఏదైనా భయముతో ఉంటే ఈ క్రిస్మస్ శుభవేళ దేనిని గూర్చి భయపడనవసరములేదని తెలియజేస్తున్నాను. ఒకవేళ నీ కుటుంబములో రక్షింపబడని వ్యక్తులు ఉన్నా నీవు కలతచెందే అవసరం లేదు. ప్రార్థిస్తే దేవుడు నీ కుటుంబములో ఉన్న ప్రతి ఒక్కర్ని రక్షించగలడు. మారుమనస్సులేని బిడ్డలు, భర్త, భార్య ఉంటే "భయపడకండి" అని ప్రభువు ఆత్మ ఈ క్రిస్మస్ సమయంలో మనతో పలుకుతుంది. **"అయితే ఆ దూత - భయపడకుడి; ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను; దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు."** - లూకా 2:10,11. క్రిస్మస్ సందేశం గమనిస్తే - అది గొర్రెల కాపరులతో గబ్రియేలు దూత - భయపడకుడి అంటాడు; మరియతో -**"మరియా, భయపడకుము; దేవునివలన నీవు కృపపొందితివి."** - లూకా 1:30

**"దయాప్రాప్తురాలా నీకు శుభము; ప్రభువు నీకు తోడైయున్నాడు."** - లూకా 1:28 అంటున్నాడు. తరచూ భయపడకు - భయపడకు అనే మాట కనబడుతుంది. యోసేపుతో దూత భయపడకు అంటాడు. **"అతడు ఈ సంగతులనుగూర్చి ఆలోచించుకొనుచుండగా, ఇదిగో ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై -దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము, ఆమె గర్భము**

**ధరించినది పరిశుద్ధాత్మవలన కలిగినది; ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను."** – మత్తయి 1:20,21

"భయపడకుము" అనేది గొప్ప ప్రసంగము. ఎందుకనగా ప్రతి నిత్యము విశ్వాసులు భయపడుతారు, అవిశ్వాసులు భయపడుతారు. మానవులకు భయము సహజము. కాని భయమును అధిగమించే శక్తి పరిశుద్ధాత్ముడు మనకు వాగ్దానము చేశాడు. ఈ క్రిస్మస్ సమయంలో ఎలీసబెతు–జెకర్యాలను జ్ఞాపకం చేసికొంటే, వారు దీర్ఘకాలంగా ప్రార్థిస్తూ యాజకధర్మం నిర్వర్తిస్తున్నారు. వారితో దూత భయపడకుమంటున్నాడు. **"అప్పుడా దూత అతనితో – జెకర్యా భయపడకుము; నీ ప్రార్థన వినబడినది."** –లూకా 1:13. మీరు ఎంతకాలమునుండి ప్రార్థిస్తున్నారు, బాధపడుతున్నారు, ఎన్నెన్ని అవసరతలు ప్రభువు సన్నిధిలో తెలియ జేస్తున్నారు. ఈ పండుగ సమయాల్లో దేవుడు 'భయపడకుము' అంటున్నాడు. నీ ప్రార్థన, ధర్మకార్యాలు, యాజకధర్మం, నీవు దేవుని పనులు నమ్మకముగా చేయడము దేవుడు చూశాడు. దేవుడు తప్పక నీ ప్రార్థనకు ఫలము ఇస్తాడు. దేవుడు మన ప్రార్థనలు ఆలక్ష్యం చేయడు. కొన్నిసార్లు ప్రార్థించి మరచిపోతాము కాని – దేవుడు నిన్ను మరువడు, నీ ప్రార్థన అంగీకరిస్తాడు. ఇశ్రాయేలు ప్రజలు బాధలో ఉన్నప్పుడు వారి మూల్గుల ధ్వని ఆయన చెవులకు వినబడింది. వారి శ్రమను చూచి వారిని విడిపించాడు.

మనము భయపడడము దేవునికి మహిమ తీసికొనిరాదు. విశ్వాసులు ఎప్పుడూ దేవునిమీద ఆనుకోవాలి, ఆయనయందు నమ్మిక యుంచాలి. దేవుని ప్రేమించువారు బలముతో ఉదయించే సూర్యునివలె ఉంటారు. పౌలు భక్తుడు **"చెప్ప శక్యము కాని ఆయన వరమునుగూర్చి దేవునికి స్తోత్రము."** – 2 కొరింథీ 9:15 అని అంటాడు. చెప్ప శక్యము కాని ఆ గొప్ప వరము యేసు ప్రభువే. ఈ లోకంలో నీకు ధనం, వెండి బంగారం, ఆస్తిపాస్తులు ఏదీ లేకున్నా యేసుప్రభువును రక్షకునిగా స్వీకరిస్తే ఈ లోకంలో నీకన్నా ధనవంతులులేరు. అందుకే ప్రభువు **"ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము?** – మార్కు 8:36 అంటాడు. ఈ సత్యసువార్తను పండుగ రోజుల్లో అందరికీ తెలియజేసే బాధ్యత విశ్వాసులకు ఉంది. కొందరు – మనము ఎందుకు క్రిస్మస్ ఆచరించాలి? అంటారు గాని తప్పకుండ మనము క్రిస్మస్ ఆచరించాలి, ఇతరులను ఆహ్వానించాలి. క్రీస్తు నీకొరకే ఈలోకానికి వచ్చి 33½ సంవత్సరాలు జీవించి తిరిగి సిలువమరణంద్వారా సర్వలోకపాప పరిహారార్థం విలువైన తన రక్తం చిందించాడని, ప్రభువునందు విశ్వాసము ఉంచువాడు నశింపక నిత్యజీవం పొందుతాడని చెప్పాలి. ఆ బాధ్యత ప్రతి విశ్వాసిపై ఉంది. ఎంతో మంది సేవకులు, సేవకురాండ్రు అనునిత్యము ఈ రక్షణ సువార్త భూదిగంతములవరకు అందిస్తున్నారు. సర్వలోకమునకు సువార్త ప్రకటింపబడుతుంది. అటుపిమ్మట అంతము వస్తుందని ప్రభువు చెప్పాడు. కాబట్టి ప్రతి విశ్వాసి రక్షణ సువార్త అందించాలి. ప్రభువు ఈ లోకానికి ఎందుకు వచ్చాడు? అది కేవలము ఈ పండుగ సమయంలో క్రొత్త బట్టలు, కేకులు, క్యాండిళ్లు, మ్యూజిక్ ఇలాగు అంబరాన్ని అంటుకునే సంబరాలు చేసికోవడమే కాకుండా యేసుప్రభువు పుట్టుకనుగూర్చిన వార్త చెప్పాలి. పౌలు భక్తుడు – అయ్యో సువార్త చాటింపనియెడల నాకు శ్రమ (1 కొరింథీ 9:16), సువార్తనుగూర్చి నేను సిగ్గుపడువాడను కాను, సువార్త దేవుని శక్తి (రోమా 1:16) అని అంటాడు.

**1. క్రిస్మస్ - ప్రేమ:** క్రిస్మస్ అనగా దేవుని ప్రేమ ప్రకటన. దేవుడు లోకమును ఎందుకు ప్రేమించాడు. తనయందు విశ్వాసముంచువాడు నశించకూడదు, నరకపాలుకాకూడదు అని. మానవుడు పాపములోనే జన్మించాడు. పాపము వలన వచ్చు జీతము మరణము. పాపముచేసి నరకపాలుకాకుండా వానిని పరలోకము చేర్చి నిత్యజీవము అనుగ్రహించుటకు దేవునికి ఇష్టమైంది. **"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."** – యోహాను 3:16 అందుకే పౌలు భక్తుడు చెప్ప శక్యంకాని గొప్పవరము నిమిత్తము దేవునికి స్తోత్రం, నేను పూర్వము హింసకుడను, దూషకుడను, హానికరుడను, సంఘమును పాడు చేసిన వానిని, ఇప్పుడైతే ప్రభువు నన్ను నమ్మి గొప్ప పరిచర్యనిచ్చాడు, పాపుల్లో ప్రధానుడనైన నన్ను కనికరించాడు, అందుకే పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు ఈ లోకానికి వచ్చాడనే వార్త నమ్మదగినది పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదని అంటున్నాడు.

**"మనము ఆయనద్వారా జీవించునట్లు, దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను; దీనివలన దేవుడు మనయందుంచిన ప్రేమ ప్రత్యక్షపరచబడెను. మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమయున్నది."** –1యోహాను 4:9–10 దేవుడు మనల్ని ఎంతగా ప్రేమించాడు! ఎక్కడో పడియున్న మనల్ని తన రక్తములో చూచుకొన్నాడు. ఏ యోగ్యత, అర్హతలేని మనపై దేవుడు అపారమైన ప్రేమచూపి కరుణించి, పాపములనుండి విడిపించి తన రక్తముతో కడిగి పవిత్రపరచి పరిశుద్ధ జనంలో చేర్చాడు. **"అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధజనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు."** – 1 పేతురు 2:9. దేవుని ప్రేమకు మనము ఏమి ఇచ్చి ఋణము తీర్చుకొనగలము. మనము పాపములోనే ఉండి నరకపాత్రులమై దేవుని ఉగ్రత అనుభవించవలసినవారిమి కాని యేసు తన రక్తముద్వారా ప్రతి దుర్నీతినుండి మనలను విడిపించి పరిశుద్ధ జనంగా చేశాడు. చీకటి, అంధకారంనుండి మనల్ని పిలిచాడు. కావున మనము దేవుని ప్రేమను మరువవద్దు. ఆ ప్రేమ మన హృదయంలో నిండుగా ఉన్నప్పుడే సువార్త సేవ చేయగలము. ఎవడైనను దేవుని ప్రేమిస్తే తన్ను తాను ఉపేక్షించుకొని ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడించాలి అంటాడు. యేసు ప్రభువు నశించినదానిని వెదకి రక్షించుటకు వచ్చాడు. కావున క్రీస్తుయేసునకు కలిగిన మనస్సు నీవు కలిగి ఉండాలి. పరిశుద్ధుడైన దేవుడు ఒక నరునిగా ఈ లోకానికి వచ్చాడు. క్రిస్మస్ అంటే దేవుడే మానవుడైన రోజు. **"ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను."** – ఫిలిప్పీ 2:6–8. ప్రభువు మనకు మంచి మాదిరి చూపించాడు. తన్నుతానే తగ్గించుకొని రిక్తునిగా చేసికొన్నాడు. మరణము పొందునంతగా తండ్రికి విధేయత చూపాడు . మనకొరకు సమర్పించుకొని దాసుని స్వరూపము ధరించాడు. 2018 సంవత్సరాలుగా ఆయనగూర్చి పాటలు వ్రాస్తూ ఉన్నారు, పాడుతూ ఉన్నారు అయినా తనివి తీరదం

లేదు. కావున ఇలాంటి ప్రేమ పొందినవారందరము ఒకరినొకరు ప్రేమింప బద్ధులమై ఉన్నాము. **"మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను. మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను."** – యోహాను 13:34,35. విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ వీటన్నింటిలో ప్రేమ చాలా గొప్పది. ప్రేమ శాశ్వత కాలముంటుంది. ప్రేమ దోషములన్నిటిని కప్పుతుంది. ప్రేమతో అనేకులను ప్రభువువద్దకు తెచ్చుటకు నీవు శాయశక్తుల ప్రయత్నించాలి.

**2. క్రిస్మస్ - సంతోషము :** **"ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను; దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు. దానికిదే మీ కానవాలు; ఒక శిశువు పొత్తిగుడ్డలతో చుట్టబడి యొకతొట్టిలో పండుకొనియుండుట మీరు చూచెదరని వారితో చెప్పెను."** – లూకా 2:10–12 ఇది చాలా గొప్ప సంతోషం. దేవుడు మన ప్రార్థనలకు జవాబిచ్చినప్పుడు మనము ఎంత సంతోషిస్తాము. జెకర్యా–ఎలీసబెతులు వృద్ధాప్యంలో ఎంత సంతోషించారు. క్రిస్మస్ సమయంలో రెండు అసాధ్యమైన కార్యాలు కంటికి కనబడతాయి. మరియ కన్యక, పురుషుని ఎరుగనిది, కాని పరిశుద్ధాత్మ శక్తిద్వారా గర్భము దాల్చింది. ఎలిజబెతు వృద్ధాప్యంలో ఉంది స్త్రీ ధర్మంకూడా నిలచిపోయి ఉండవచ్చు, ఆమెకు గర్భఫలము కలిగింది. దేవుడు అసాధ్యమైన కార్యాలను సాధ్యపరుస్తాడు. **"నా మాటలు వాటికాలమందు నెరవేరును."** – లూకా 1:19 దేవుని మాటలు దేవుని కాలములో తప్పకుండ నెరవేరుతాయి. అందుకే మనము సంతోషించాలి. దేవుడు నీ అంగలార్పును నాట్యంగా మార్చుతాడు. అది యేసుప్రభువుకే సాధ్యం. ఆయన నీ దుఃఖదినములు సమాప్తం చేస్తాడు. భారభరిత హృదయానికి స్తుతివస్త్రం ధరింపజేయగలడు. దుఃఖానికి ప్రతిగా ఆనందతైలము ఇవ్వగలడు. అందుకే యేసుప్రభువు ఈ లోకమునకు వచ్చాడు.

**"ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను. నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకును చెరలోనున్నవారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును యెహోవా హితవత్సరమును మన దేవుని ప్రతిదండన దినమును ప్రకటించుటకును దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకును సీయోనులో దుఃఖించువారికి ఉల్లాస వస్త్రములు ధరింపజేయుటకును బూడిదెకు ప్రతిగా పూదండను దుఃఖమునకు ప్రతిగా ఆనందతైలమును భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతివస్త్రమును వారికిచ్చుటకును ఆయన నన్ను పంపియున్నాడు."**
– యెషయా 61:1–3. నా సేవా అనుభవంతో చెప్పగలను. ఎంతోమంది నాయొద్దకు వచ్చి ఏడ్చి, ప్రలాపించి, గుండె కొట్టుకొంటారు. ప్రభువును గూర్చి వారికి చెప్పాక వారి ముఖవర్చస్సు, జీవితాలు, స్థితిగతులు మారిపోవడం చూశాను. ఇంత గొప్ప శుభవర్తమానము ప్రకటించకుంటే ఎంత దౌర్భాగ్యస్థితి. నీవు పొందిన వెలుగు మంచము క్రింద, కుంచము క్రింద పెట్టక దాన్ని ఎత్తిపట్టుకోవాలి. ప్రభువు లోకానికి రక్షకుడని చాటి చెప్పాలి. ఎందుకంటే ఈ సంతోషము నీకు మాత్రమే పరిమితి కాదు, ఇది ప్రజలందరికి కలుగబోవు మహా సంతోషకరమైన శుభవర్తమానము. కావున ప్రతిదినము సువార్త అందించాలి. నేను గొప్పదైవజనుడైన పి.టి. చాకో గారి చరిత్ర చదివాను. మా నాన్న పాస్టర్ ఎ.ఎన్. మాథ్యూగారు, పాస్టర్ పి.ఎం. సామ్యేల్‌గారు, పాస్టర్ పి.టి. చాకోగారికి వీరందరు సమకాలికులు. 1940 సంవత్సరంలో వారు ఆంధ్రప్రదేశ్‌కు సువార్త సేవ నిమిత్తము వచ్చారు. గొప్ప గొప్ప దైవజనుల త్యాగఫలితముగా మనమందరము పరిశుద్ధాత్మతో నింపబడి విశ్వాస జీవితాన్ని సంతోషంగా గడుపుతున్నాము. పాస్టర్ పి.టి. చాకో గారు రోజుకు ఒకరికైనా యేసుప్రభువు గురించి చెప్పకుండా భోజనం చేసేవారుకాదట. అలాగు ఆయన ఎంతో గొప్ప సేవాపరిచర్య చేశాడు. సువార్తద్వారానే ప్రజలకు సంతోషం. పండుగ సమయంలో కడుపునిండా తింటే సంతోషం వస్తుందా? పాశ్చాత్య దేశాల్లో అతిగా తిని, త్రాగి గుండెపోటు, రోడ్డు ప్రమాదాల్లో చనిపోతారట. చావడానికా మనం తిని త్రాగేది. కాదు, యేసు ప్రభువు జీవము, సమృద్ధియైన జీవము ఇవ్వడానికి వచ్చాడు. తూర్పు దేశపు ముగ్గురు జ్ఞానులు నక్షత్రాన్ని చూచి ప్రయాణించి బాలయేసుని చూచుటకు ఆ ఇంటిలోనికి ప్రవేశించినప్పుడు అత్యానందభరితులై బంగారము, బోళము, సాంబ్రాణి సమర్పించారు (మత్తయి 2:10–11). అలాంటి సంతోషము నీవు పొందాలంటే అది ప్రభువుకే సాధ్యము. కష్టాలు, నష్టాలు, రోగాలు, దుఃఖము, బాధలు, భయాలు వచ్చినా నీ సంతోషము చెక్కుచెదరకుండా ఉండాలంటే అది యేసువలననే సాధ్యము. అందుకే పౌలు భక్తుడు ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి (ఫిలిప్పీ 4:4) అంటాడు. ఆనందం, సంతోషం అనేవి దేవుడిచ్చునవి. పరిస్థితులు తారుమారైనా, పరిస్థితులు సహకరించకున్నా ఇబ్బందుల్లో అపజయాల్లో నీకు ప్రభువు ఇచ్చిన సంతోషం అపహరించుటకు ఎవరికీ సాధ్యంకాదు. ఆ సంపూర్ణ ఆనందంతో ఈ జీవితయాత్రలో ముందుకు సాగడం అదే ప్రభువు ఇచ్చిన మహా సంతోషం. అది రక్షణ సంతోషం. యేసు మనలో ఉన్నందుకు మనము సంతోషించాలి. ఇది గొప్ప భాగ్యము. ఒక రోజు ఒక వ్యక్తి వైద్యుని వద్దకు వెళ్లి – నేను చాలా క్రుంగిపోయాను నాలో చాలా అసమాధానము ఉంది, నాకేదైనా ఉపశమనం కలిగే మందు ఇవ్వమన్నాడు. వైద్యుడు ఆ వ్యక్తితో – ఇక్కడ దగ్గర్లో ఒక సర్కస్ జరుగుతుంది దాంట్లో ఒక జోకర్ ఉన్నాడు, భలే నవ్విస్తాడు, నీవు ఆ జోక్స్ వింటే కడుపుబ్బ నవ్వుతావు, చాలా నెమ్మది, సంతోషం వస్తుందన్నాడు. అప్పుడా వ్యక్తి – ఆ జోకర్‌ని నేనే అన్నాడట. అలాగు లోకము ఇచ్చే సంతోషముకాదు. యేసుప్రభువు – నా శాంతిని మీకు అనుగ్రహిస్తున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీకు అనుగ్రహించుట లేదు (యోహాను 14:27) అంటాడు. ఈ సంతోషం నీకు కావాలంటే, ఇంకా నీవు ప్రభువును ఎరుగకుంటే ఇదే మిక్కిలి అనుకూలమైన సమయం, ఇదే రక్షణ దినం. యేసుప్రభువు నీ హృదయమనే తలుపుయెదుట నిలువబడి తట్టుచున్నాడు. ఆయన స్వరము విని ఆహ్వానిస్తే ప్రభువు నీయొద్దకు వచ్చి నీతో సహవాసం చేస్తాడు. శ్రమల్లో నీవు ఆనందిస్తావు. యేసు ప్రభువు జన్మించాడు– జన్మించాడు అని సంతోషించుటకంటె ఆయన నీ హృదయంలో జన్మించాడని సంతోషించుటే దేవుడు మెచ్చుకొనే విషయం.

**3. క్రిస్మస్ - సమాధానము :** యెషయా భక్తుడు 700 సంవత్సరాల క్రితమే ప్రవచించాడు. ఇదిగో మనకు శిశువు అనుగ్రహింపబడును, మనకు కుమారుడు అనుగ్రహింపబడును అతని భుజముమీద రాజ్యభార ముండును. ఆలోచనకర్త, ఆశ్చర్యకరుడు, బలవంతుడగు దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి (యెషయా 9:6) అని ఆయనకు పేరు అంటాడు. సంతోషము ఉంటేనే సమాధానము ఉంటుంది. సమాధానము ఉంటే సంతోషము ఉంటుంది. ఆత్మనుండి ఉద్భవించిన ఫలము ప్రేమలో ఇమిడి ఉన్న నవరుచులు–ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము (గలతీ 3:22). ఈ సంతోషము దేవుని బిడ్డలకే

ఉంటుంది. హాయిగా నిద్రించేది దేవుని ప్రజలే. ఎవని మనస్సు దేవునిమీద ఆనుకొని ఉంటుందో వానిని పూర్ణశాంతిగలవానిగా చేస్తాడు (యెషయా 26:3). శ్రమలు లేనందుకు కాదు సమాధానం. శ్రమలు, బాధలు, భయాలు ఉన్నాయి. మనము ఈ లోకములోనే ఉన్నాము. అయినా సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము మీ హృదయములకు, తలంపులకు కావలి ఉంటుంది (ఫిలిప్పీ 4:7). దేవుడిచ్చే సమాధానం ప్రభువును రక్షకునిగా స్వీకరిస్తేనే నీకు లభిస్తుంది. లేకుంటే ఈ లోకంలో భయం, భీతి, ఆందోళన, కలవరముతో బ్రతుకుతాము. కాకి ఎల్లప్పుడు రెక్కలు కొట్టుకొంటూ కావ్ కావ్ అని అల్లరి చేస్తుంది. కాని పరిశుద్ధ గ్రంథంలో విశ్వాసిని పక్షిరాజుతో పోల్చాడు.

**"యెహోవాకొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు వారు పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు."** – యెషయా 40:31. They will be above all these problems. వారు శ్రమ అనుభవిస్తున్నా, పరిస్థితులు తారుమారైనా వారిలో ఉన్న సమాధానాన్ని దోచుకోవడం ఎవరి వశముకాదు. అందుకే సమాధానకర్తయగు అధిపతి (Prince of Peace) అయిన ప్రభువుద్వారానే మీకు ఈ సమాధానము లభిస్తుంది. **"భక్తిహీనులు కదలుచున్న సముద్రమువంటివారు అది నిమ్మళింపనేరదు దాని జలములు బురదను మైలను పైకివేయును. దుష్టులకు నెమ్మది యుండదని నా దేవుడు సెలవిచ్చుచున్నాడు."** – యెషయా 57:20–21 దుష్టులకు ఎప్పుడూ నెమ్మది ఉండదు. దేవుని బిడ్డలకు ఈ సమాధానము దేవుడనుగ్రహిస్తాడు. దేవుడు ఇచ్చే ప్రేమ, సంతోషం, సమాధానం, నిరీక్షణ డబ్బుతో కొనగలిగేవికావు వెండి బంగారములతో సంపాదించేవి కావు. పేతురు యోహానులు పుట్టు కుంటివాన్ని చూసి వెండి బంగారములు మాయొద్ద లేవు, మాకు కలిగిందే నీకు ఇస్తున్నాము, నజరేయుడైన యేసు నామమున లేచి నడువుము (అపొ.కా. 3:6–7) అన్నప్పుడు వాడు దిగ్గున లేచి నిలిచి నడుస్తూ గంతులు వేస్తూ దేవాలయములోనికి వెళ్లి దేవుని స్తుతిస్తున్నాడు. అన్ని నామములకు పై నామము యేసు నామము. తన్నుతాను తగ్గించుకొని రిక్తునిగా చేసికున్నాడు. దేవుడతని హెచ్చించి అన్ని నామములకంటె పై నామము అతనికి ధరింపజేశాడు. ఈ నామమునే నీవు ధరించుకోవాలి. ఈ నామముననే స్వస్థత, విడుదల, పాపప్రాయశ్చిత్తము, దయ్యములు వదలిపోవుట, మంత్రతంత్ర శక్తులు లయమైపోతాయి. యేసునామములో చాలా శక్తి ఉంది. రక్షణ పొందినవారు ఈ నామమును ధరించుకొంటున్నారు. ఈ నామంలోనే నీవు అడిగినవన్నీ పొందుతున్నావు.

**4. క్రిస్మస్ - నిరీక్షణ :** ఈ లోకములో లేనిది నిరీక్షణ. కొందరు మాకు ఇక నిరీక్షణకు ఆధారమే లేదంటారు. మా పరిస్థితులకు నిరీక్షణ లేదని లోకస్తులు చెబుతారు. కాని యేసులో ఉన్నవాడు నిరీక్షణతో నింపబడతాడు. ఎందుకంటే యేసే నిరీక్షణకర్త, విశ్వాసమునకుకర్త, రక్షణకర్త, ఓర్పు ఆదరణకు కర్త, ప్రేమ సమాధానములకు కర్త. నీకు నిరీక్షణ లేకుంటే యేసు ప్రభువును ఆశ్రయించాలి. యేసును నమ్మిన నీకు విస్తారమైన నిరీక్షణ ఉంది. **"కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసముద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపునుగాక."** – రోమా 15:13. అబ్రాహాము నిరీక్షణకు ఆధారము లేనప్పుడు నిరీక్షణ కలిగి నమ్మి పొందాడు. ఈ రోజు నీకు ఏ ఆధారము లేకుంటే నిరీక్షణకర్తయగు యేసుక్రీస్తును నమ్మాలి. ఎవరైనా నీతో – నీది చాలా నిరీక్షణలేని పరిస్థితి, నీ కుమారుడు మారడు, నీ అప్పులు తీరవు, నీ రోగము కుదుటపడదు, నీ పరిస్థితులు ఏమీ మారవు, నీకు ఏ నిరీక్షణ లేదు అంటే నాకు ప్రభువులో విస్తారమైన నిరీక్షణ ఉంది అని చెప్పాలి.

నేను డేక్స్ బైబిల్ రచయిత చరిత్ర చదివినప్పుడు నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. అతను యౌవనస్థునిగా ఉన్నప్పుడు చెయ్యని పాపాలు, నేరాలు లేవు. ఘోరాలన్నీ చేసిన భయంకరమైన పరిస్థితి. తండ్రి అతని బాల్యంలోనే చనిపోయాడు. 13 సంవత్సరాల వయస్సులో చాలా అల్లరి పిల్లవాడు. 8 మంది పిల్లల్లో ఒకడు ఈ డేక్స్. తల్లి ఎంతో కష్టపడి పెంచింది. ఇతను చాలా మోటువాడుగా మారాడు. తల్లి మాత్రం ప్రార్థన మానలేదు. తల్లి తమ పిల్లలకొరకు ప్రార్థిస్తే వారు గొప్ప భక్తులౌతారు. తల్లులు విసుకక ప్రార్థించాలి. అతని తల్లి అలాగు చేసింది. వీరి వద్దకు ఒక ప్రసంగీకుడు వచ్చి ప్రసంగిస్తుంటే ఈ అల్లరి పిల్లవాడు పాడైపోయిన కోడి గ్రుడ్డు ఆ ప్రసంగీకుని పైకి విసిరాడు. ఆ ప్రాంతం అంతా దుర్వాసనతో నిండిపోయింది. అతని తల్లి సిగ్గుతో తలవంచుకొంది. ఒక్కసారిగా ఆమె లేచి వెళ్లి అతని చెయ్యిపట్టుకొని నీవు మారేంతవరకు నేను యేసయ్య పాదాలు విడువను, నీవు ఏ పీఠముమీద ప్రసంగీకునిపైకి గ్రుడ్లు విసిరావో నీవు ఆ పీఠంపై ఉండి ప్రసంగించేవరకు నా పోరాటం వదలనునిందట. చివరికి ఆ తల్లి ప్రార్థనే గెలిచింది. 20 సంవత్సరాల వయస్సులోనే యేసుప్రభువును రక్షకునిగా అంగీకరించి, అదే పీఠముమీద దేవుని వాక్యము అందించడము మాత్రమే కాక అద్భుతమైన జ్ఞాపకశక్తి దేవుడతనికి అనుగ్రహిస్తే డేక్స్ వ్యాఖ్యాన గ్రంథం రచించి ప్రపంచానికి ఇచ్చాడు. దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు. దేవుని మాట వాటికాలమందు నెరవేరుతుంది. దేవుడు నిశ్చయించిన ఏ కార్యం జరుగకుండా పోదు. **"దేవుడు చెప్పిన యేమాటయైనను నిరర్థకము కానేరదు."** – లూకా 1:37 ❀


**దయచేసి గమనించండి**

UPF Ph. 040-27624030
27624031, 29704032

"యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్" పరిచర్యలకు మీరు పంపదలచిన విరాళాలను
చెక్ ద్వారా, డి.డి. ద్వారా మరియు ఆన్‌లైన్ బ్యాంకు ద్వారా మాకు పంపగలరు.
**యు.పి.ఎఫ్. ఆఫీసులో స్వైపింగ్ మిషన్ అందుబాటులో ఉంది.**
మీరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దేవుని సేవలో తోడ్పడగలరు.
బ్యాంకు మరియు ఖాతా వివరాలు :
**United Peoples Fellowship, Current a/c no. 133911100000946 Andhra Bank, Ramnagar.**
**IFSC Code ANDB0001339** ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ **ANDB0001339**
ఆన్‌లైన్ ద్వారా విరాళము పంపేవారు పంపిన తేది, పూర్తి పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ తెలియపరచగలరు.

# దేవుని సహస్రనామములు

గత సంచిక తరువాయి...

## 283. సమాధానకారకుడు - ఎఫెసీ 2:16

**"తన సిలువవలన ఆ ద్వేషమును సంహరించి, దానిద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధానపరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారకుడై యున్నాడు".** - ఎఫెసీ 2:16

**'సమాధానకారకుడు'** ఆయన నామము. దేవుడు మానవులకు ఇచ్చిన గొప్ప బహుమానము సమాధానము. మీరు ఎవరితోనైనా అసమాధానముగా ఉంటే 'సమాధానకారకుడు' అనే నామము ధ్యానించిన తరువాత వారిని క్షమించి వారితో సమాధానపడమని చెపుతున్నాను. వారు మీకెంత కీడు చేసినా అంతా మరచిపోండి. ఒక సహోదరి ఇక్కడ సాక్ష్యము పంచుకుంది. 32 సంవత్సరములనుండి తన అన్నగారితో మాట్లాడటము లేదు. యు.పి.ఎఫ్. ఆరాధనకు వస్తున్నప్పటినుండి దేవుడు ఆమెతో మాట్లాడుతున్నాడట -వెళ్లి తన అన్నా వదినలతో సమాధానపడమని. చూస్తే ఇద్దరూ ఒకే సంఘమునకు వెళతారు. కనబడగానే ఒకరినొకరు చూసికోకుండా ముఖము త్రిప్పుకుంటారు. ఆ సహోదరికి దాదాపు 52 సంవత్సరముల వయస్సుంటుంది. 32 సంవత్సరాల క్రితము ఎందుకు గొడవపడ్డారోకూడ ఆమెకు సరిగ్గా జ్ఞాపకము లేదు. కాని ఎప్పుడైతే పరిశుద్ధాత్ముడు ఆమెను దర్శించాడో వెంటనే తన్ను తాను తగ్గించుకొని అన్నా వదినలను క్షమాపణ అడుగగానే అన్నా వదినలు కరిగిపోయారు. నిజముగా యేసుప్రభువు కార్యము జరిగించాడు. ఒకరితో ఒకరు సమాధానపడ్డారు.

సూర్యుడస్తమించువరకు కోపము నిలిచియుండకూడదని వాక్యంలో గమనిస్తాము.

**"కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి;"** - ఎఫెసీ 4:26,27

ఆయన **సమాధానకారకుడు.** నీలో నీ కుటుంబములో శాంతి సమాధానము లేకుండా, నీవు ఇతరులను క్షమించకుండ వారితో సమాధానపడకుండ చక్కని స్వరముతో గొంతెత్తి పాటలు పాడినా వ్యర్థమే. సమాధానము లేకుండా నీవు ఏ పని చేసినా దేవుడు అంగీకరించడు. ఎందుకంటే ఆయన సమాధానకర్త. సమాధానకారకుడు. మనము చేసే పరిచర్య సమాధానపరిచర్య అందించే సువార్త సమాధానసువార్త అన్న సంగతి మరచిపోకూడదు.

**"కావున నీవు బలిపీఠమునొద్ద అర్పణము నర్పించుచుండగా నీమీద నీ సహోదరునికి విరోధమేమైననుకలదని అక్కడ నీకు జ్ఞాపకము వచ్చిన యెడల అక్కడ బలిపీఠము నెదుటనే నీ యర్పణము విడిచిపెట్టి, మొదట వెళ్లి నీ సహోదరునితో సమాధానపడుము, అటు తరువాత వచ్చి నీ యర్పణము నర్పింపుము"** - మత్తయి 5:23-24

నీ మనస్సులో ఎవరిమీదనైనా విరోధభావముంటే దేవుడు నీ ప్రార్థన అంగీకరించడు. కనుక మొదట వారితో సమాధానపడి తిరిగి బలి అర్పించమని యేసుప్రభువు జనసమూహామునకు బోధిస్తున్నాడు.

**"సమాధానము వెదకి దాని వెంటాడుము"** - కీర్తనలు 34:14

సమాధానకారకుడైన దేవుడు నీకు తోడుగా ఉండి నీ ప్రార్థనలన్నీ సఫల పరచాలంటే అందరితో సమాధానము కలిగియుండాలి.

ఒక రిటైర్డ్ ఆర్మీ డాక్టర్ -దాదాపు 75 సం॥ల వయస్సుంటుంది. ప్రార్థన చేయించుకోవడానికి వచ్చాడు. మీ సమస్య ఏమిటని అడిగినప్పుడు అతడు కన్నీళ్లతో అమ్మా, 40 సం॥ల నుండి నా భార్య నాతో మాట్లాడటము మానేసింది. ఇద్దరము ఒకే ఇంట్లో ఉంటాము కాని వేరు వేరుగా ఉంటాము. ఎవరి వంట వారే చేసికుంటామని చెప్పాడు. పిల్లలందరు వివాహములై మంచి ఉన్నతమైన స్థానములలో ఉన్నారు. కాని ఉద్యోగరీత్యా దూరప్రదేశములలో ఉన్నారు. దేవుడు నాకు అన్నీ ఇచ్చాడు. నాకు దేనికీ కొదువ లేదు. గాని నా భార్య నాతో మాట్లాడకపోవడము నాకెంతో బాధనిపిస్తుంది. మీరు ఒక్కసారి మా గృహమును దర్శించి నా భార్యకి కౌన్సెలింగ్ చేయండి, ప్రార్థన చేయండి అని చెప్పాడు. వెంటనే ఆ సహోదరుని మంచి మాటలతో ఆదరించి ధైర్యపరచి వీలు కలిగినప్పుడు తప్పకుండా మీ గృహమును దర్శిస్తానని చెప్పి ప్రార్థన చేసి పంపించాను. కాని దైవచిత్తము అలాగు ఉందేమో 3 రోజులకే ఆ సహోదరుని ఫోటో ఒబిట్యూరి కాలమ్‌లో చూశాను. ఆ సహోదరుని నా దగ్గరకు నడిపించిన ఇంకొక సహోదరుని పిలిచి ఏంటీ మొన్న నా దగ్గరకు వచ్చినప్పుడు బాగానే ఉన్నాడు. ఇంత అకస్మాత్తుగా ఏలాగున మరణించాడని అడిగాను. అతడు – ఏం చెప్పాలమ్మా, ఆయన హార్ట్ పేషెంట్. ఆయనకు హార్ట్‌ఎటాక్ వచ్చి నొప్పితో కేకలు వేస్తుంటేకూడ ప్రక్క గదిలోనే ఉన్న ఆయన భార్య వినిపించుకోకుండా తాళము వేసికొని ఎక్కడకో వెళ్లిపోయింది. సమయమునకు చూసేవారు లేక, సరైన వైద్య సహాయము అందనందున అతడు మరణించాడని చెప్పాడు. నాకు చాలా బాధనిపించింది. ఎంత ఘోరము! ఇంత భయంకరమైన స్త్రీలుకూడ ఉంటారా అనిపించింది. ఏమి లాభము? నీవు నీ భర్తను క్షమించి ఆపదలో ఆదుకోలేక పోయావని నాకనిపించింది. మనము ఇంట్లో గొడవపడతాము గాని అది కొద్దిసేపే. మళ్లీ కలసిపోతాము. ఒకరిపై ఒకరికి ప్రేమ కలుగుతుంది. చేసిన తప్పులు మరచిపోయి క్షమించి తిరిగి ఏకమైపోతాము కాని 40 సం॥లు మాట్లాడుకోకుండా ఒకే ఇంట్లో కలసి ఉన్న భార్యాభర్తలను చూస్తే నాకు వింతగా అన్పిస్తుంది. ఆ సహోదరి ఎంత కఠినాత్ములో, మూర్ఖురాలోననిపిస్తుంది. మనము సమాధానకారకుడైన దేవుని బిడ్డలము. మన హృదయము ఎల్లప్పుడు దైవ ప్రేమతో నిండియుండాలి. యేసుప్రభువు ఈ లోకానికి ఎందుకు వచ్చాడో, నిజమైన క్రిస్మస్ పండుగ అర్థము ఏమిటో గ్రహించాలి.

పాపివైన నీకు పరిశుద్ధుడైన తండ్రితో సమాధానము కలిగించడానికే ఆయన సిలువలో మరణించాడు. పాపివైన నీవు పరిశుద్ధుడైన దేవునితో సహవాసము కోల్పోయావు. కాని యేసుప్రభువు సిలువమరణముద్వారా తండ్రియైన దేవునితో సమాధానపరచబడి సహవాసము కలిగియుండి అబ్బా, తండ్రీ అని పిలువడానికి అర్హత కలిగించాడు. ఆయన సమాధానకారకుడై మనలను దేవునితో సమాధానపరచాడు.

అందుకే మనము చంటిబిడ్డలాగా ఉండాలి. వెంటవెంటనే క్షమించే స్వభావము కలిగియుండాలి. మా వివాహమై 30 సం॥లు అయిపోయింది. కాని ఏనాడు అయ్యగారు అన్న మాటలు నా హృదయములో ఉంచుకోను. వెంటనే సమాధానపడతాను. నిన్నటి విషయములు ఈ రోజు జ్ఞాపకమునకు తెచ్చుకోను. నిన్నటి దినము గతించిపోయింది. ఈ రోజు యెహోవా అనుగ్రహించిన నూతనమైన దినము. దీనియందు ఆనందించాలి. ఇదే నా పద్ధతి. మునుపటి సంగతులు జ్ఞాపకము చేసికొని నీవు నన్ను అప్పుడు ఆమాట అన్నావు అని ఏనాడు నా భర్తను నేను సాధించలేదు. వెంట వెంటనే క్షమిస్తాను మరచిపోతాను, ప్రేమిస్తాను, మునుపటి సంగతులు ఏనాడు జ్ఞాపకము చేసికోను. పూర్తిగా క్షమించి ప్రేమించడానికి దైవశక్తిని పొందాను. దేవుడు ఊరికే నన్ను పిలువలేదు. దైవచిత్తము నెరవేర్చాలి. దైవకార్యములు జరిగించాలి. దేవునిలో ఆనందిస్తూ ముందుకు సాగాలి.

నీవు వేలకొలది భాషలు మాట్లాడి ఎంతగా ఆత్మలో ఆనందించినా నీవు ఇతరులను క్షమించకుంటే దండగ. ఆయన నామము సమాధాన

కారకుడు. నీలో సమాధానము లేకుంటే ఆయన నామములో ప్రార్థన చెయ్యి. దేవా, నాకు సమాధానము లేదు. వారు నన్నెంతో గాయపరచారు. క్షమించడానికి నాకు వీలు కావడము లేదు. నీవు క్షమించుటకు సిద్ధమనస్సు కలిగిన దేవుడవు. సమాధానకారకుడవు. దివ్యమైన సమాధానముతో నా హృదయం నింపమని ప్రార్థించు.

**"శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి."** - రోమా 12:18

నాకింకా అర్థము కాని విషయమేమిటంటే శాంతి సమాధానములకు నిలయములుగా వుండాల్సిన సంఘములలో ఎందుకు గొడవలు? అక్కడ సమాధానకర్త, సమాధానకారకుడైన దేవుడు లేడా? అన్పిస్తుంది. సమాధాన కారకుని లోకానికి చాటించవలసిన సంఘములలో ఎందుకు అసమాధానమంటే వారిలో తగ్గింపులేదని నాకనిపించింది. ఎవరికి వారు మేము గొప్ప అనుకుంటున్నారు. అధికార దాహము, అసూయ, గొడవలు, కక్షలకు కారణమవుతుంది. అందుకే సమాధానకారకుడు అట్టి సంఘముల మధ్య సంచరించడు.

ఆయనే సమాధానకారకుడు. ఆయన శాంతిని మనకు అనుగ్రహిస్తాడు. ఆయనే శాంతిదాయకుడు. దేశములో ప్రపంచములో యుద్ధాలు చెలరేగితే ముందుగా శాంతి సమాధానములకొరకు ప్రార్థించమని దేవుని సేవకులకు మంత్రుల దగ్గరనుండి అధికారుల దగ్గరనుండి ఉత్తరములు వస్తాయి. ఎందుకంటే దేవుని బిడ్డలు, దైవసేవకులు ప్రార్థిస్తే సమాధానకారకుడైన దేవుడు శాంతి, సమాధానములను అనుగ్రహిస్తాడు. ఆయనే యుద్ధములను మాన్పువాడు, విల్లు విరుచువాడు, బల్లెమును తెగనరుకువాడు, యుద్ధరథములను అగ్నిలో కాల్చివేస్తాడు. ప్రభువా, నీవు సమాధానకారకుడవు. సమాధానము దయచేయమని ప్రార్థించాలి. యేసుప్రభువు పుట్టినప్పుడే దూతలు - సర్వోన్నతమైన స్థలములో దేవునికి మహిమయు, భూమిమీద ఆయన కిష్టులైన వారికి సమాధానము అని ప్రకటించాయి. భూమిమీద అందరికీ సమాధానమనలేదు గాని దేవుని కిష్టులైనవారికి సమాధానము అని ప్రకటించారు. దేవుని కిష్టులైనవారికి సమాధానము కనుక దేవునికిష్టునిగా, ఇష్టురాలిగా మారిపోవాలి. అప్పుడు దివ్యమైన దేవుని సమాధానముతో నింపబడతాము. సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము మీ హృదయములో వుంటుంది.

పరలోక ప్రార్థనలో యేసుప్రభువు - మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుమని ప్రార్థన నేర్పిస్తాడు. అంటే మనము ఇతరుల తప్పులు క్షమించకుంటే దేవుడు మన తప్పులు క్షమించడని అర్థము. నీవెంతగా ఇతరులను క్షమిస్తే అంతగా క్షమింపబడతావు. నీవు క్షమించే స్వభావము కలిగియుండాలి. ప్రతి చిన్న విషయమునకు కోపముతో మండిపడకుండ దేవుని ప్రేమతో నింపబడాలి. దేవుని వెలుగులో నడుచుకోవాలి. అప్పుడు నీ జీవితము చిన్న పరలోకముగా మారిపోతుంది. దేవుని కిష్టమైన బిడ్డగా మారిపోతావు. అప్పుడు అన్యజనులు నీతట్టు ఆకర్షితులవుతారు.

చాలామంది సంఘనాయకులు, కాపరులు నన్నుడుగుతారు. అమ్మా, రెండు కొప్పులు ఒకచోట కుదురుకోవు. అలాంటిది ఇంతమంది స్త్రీలను వేలజనమును ఐకమత్యముతో ఏవిధముగా నడిపిస్తున్నారు, మీ రహస్య మేమిటని అడుగుతారు. వారందరితో మేము సమాధానకారకుడైన దేవుని ఆరాధిస్తున్నాము. ఆయనే మా మధ్య సంచరిస్తు మమ్ములను ఏకమనస్సుతో, ఐకమత్యముతో సమాధానముతో నడిపిస్తున్నాడని చెపుతాను. దేవునికి స్తోత్రము కలుగును గాక.

**'సమాధానకారకుడు'** అను నామముతో దేవుని స్తుతించి ప్రార్థించు. ఈ నామము ధ్యానించిన తరువాత నీకింక శత్రువులుండకూడదు. నిన్నెవరైనా హింసించి, గాయపరిస్తే వారిని పూర్తిగా క్షమించే మంచిమనస్సు దయచేయమని, దివ్యమైన దేవుని సమాధానము నీకనుగ్రహించమని ప్రార్థించాలి. సమాధానకారకుడైన దేవుడు తన దివ్యమైన సమాధానము నీకిస్తాడు.

## 284. యూదుల రాజుగా పుట్టినవాడు

- మత్తయి 2:2

**"రాజైన హేరోదు దినములయందు యూదయ దేశపు బేత్లెహేములో యేసు పుట్టిన పిమ్మట ఇదిగో తూర్పు దేశపు జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి - యూదుల రాజుగా పుట్టినవాడెక్కడ నున్నాడు? తూర్పు దిక్కున మేము ఆయన నక్షత్రము చూచి, ఆయనను పూజింపవచ్చితిమని చెప్పిరి".** - మత్తయి 2:1,2

తూర్పుదేశపు జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి యూదుల రాజుగా పుట్టినవాడు ఎక్కడ ఉన్నాడు అంటున్నారు. ప్రవక్తలు ప్రవచించారు. యూదయ దేశములోనుండి ఒక రాజు ఉదయిస్తాడని అతడు ఇశ్రాయేలీయులను ఏలబోతున్నాడని ప్రవచించారు. ఆయన యూదులకే రాజని వారనుకుంటున్నారు కాని ఆయన రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు సర్వభూమికి మహారాజైయున్నాడు. ఆయన సర్వలోకానికి రాజు సమస్త అన్యజనులకు మహారాజై యున్నాడు. యూదుల రాజుగా పుట్టిన వాడెక్కడ అని జ్ఞానులు వెదకుతున్నారు. ఎందుకంటే వారు గ్రహించారు. యేసుప్రభువు గొప్పవాడని రాజుల రాజని, ప్రభువుల ప్రభువని ఆయన మాత్రమే పూజార్హుడని ఆయనను పూజించడానికి వచ్చారు. కొన్ని వేల మైళ్ల దూరము ప్రయాణించి బంగారము, బోళము, సాంబ్రాణిలను కానుకలుగా తీసికొనివచ్చారు. ప్రవక్తలు ప్రవచించిన ప్రవచనములు నెరవేరాయి. ఇదిగో ఆయన నక్షత్రమును మేము చూస్తున్నాము. ఆయనను పూజింపవచ్చామని హేరోదు రాజును అడుగుతారు. యూదుల రాజుగా పుట్టినవాడెక్కడ ఉన్నాడని శాస్త్రులు, పండితులు జ్ఞానులు తరచి చూస్తున్నారు. ప్రభువును వెదకుతున్నారు. ఈ లోకములో అసలైన జ్ఞానము దేవుని వెదకడమే. ఈ లోకములో ఏదేదో వెదకుతుంటాము కాని ప్రభువును వెదకడము నేర్చుకో. మొట్ట మొదట ఆయన నీతిని రాజ్యమును వెదకితే సమస్తము అనుగ్రహింపబడుతుంది. ఆయనను వెదకువారు ఆయనను కనుగొంటారు. దేవుని, ఆయన సన్నిధిని, ఆయన బలమును ఆయన ప్రసన్నతను వెదకువారి హృదయాలు తెప్పరిల్లుతాయి.

జ్ఞానులు ఆయన నక్షత్రమును చూచి ఆయనను పూజించాలని వెదకుతున్నారు. యూదుల రాజని గ్రహించారు, కనుగొన్నారు. బాలయేసుకు సాష్టాంగపడ్డారు. వారు ప్రభువును అన్వేషిస్తు ప్రయాణము చేశారు. చివరకు కనుగొన్నారు. వారికి మార్గము చూపింది నక్షత్రము. నన్ను జాగ్రత్తగా వెదకువారు నన్ను కనుగొంటారని వాక్యములో చూస్తాము.

**"నన్ను జాగ్రత్తగా వెదకువారు నన్ను కనుగొందురు."**-సామెతలు 8:17

**"అనుదినము నా గడపయొద్ద కనిపెట్టుకొని నా ద్వారబంధముల యొద్ద కాచుకొని నా ఉపదేశము వినువారు ధన్యులు. నన్ను కనుగొనువాడు జీవమును కనుగొనును యెహోవా కటాక్షము వానికి కలుగును. నన్ను కనుగొననివాడు తనకే హాని చేసికొనును నాయందు అసహ్యపడు వారందరు మరణమును స్నేహించుదురు"** - సామెతలు 8:34-36

**యూదుల రాజుగా పుట్టినవాడు** అను నామము ధ్యానించినప్పుడు నీవు యూదులకు మాత్రమే కాదు సర్వలోకానికి రాజువని దేవుని స్తుతించాలి. మనము యూదులము కానప్పటికి విశ్వసించిన ప్రతి ఒక్కరికి ఆయన రాజుగా మారిపోతాడు.

# దేవుని వెయ్యి వాగ్దానములు

గత సంచిక తరువాయి...

## 118. నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని; నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను; నేను నిన్ను బాగుచేసెదను.

– 2 రాజులు 20:5

అనారోగ్యముతో బాధపడేవారికి ఎంత గొప్ప ఆదరణకరమైన వాగ్దానము! దుఃఖములో ఉన్నవారికి ఎంతో ఆదరణ నిస్తుంది. నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని; నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను; నేను నిన్ను బాగుచేసెదనని దేవుడు రాజైన హిజ్కియాతో సెలవిస్తున్నాడు. రాజైన హిజ్కియాకు మరణకరమైన రోగము వచ్చినప్పుడు ప్రవక్త అయిన యెషయా అతని దగ్గరకు వచ్చి నీవు మరణమవుచున్నావు బ్రదుకవు గనుక నీవు నీ ఇల్లు చక్కబెట్టుకొనమని దేవుడు సెలవిస్తున్నాడని అతనిని హెచ్చరిస్తాడు. అప్పుడు రాజైన హిజ్కియా తన్ను తాను తగ్గించుకొని తన ముఖము గోడతట్టు త్రిప్పుకొని కన్నీటితో దేవునికి మొఱ్ఱపెడతాడు. నేను నీ సన్నిధిలో యథార్థహృదయముతో ఏ విధముగా నడుచుకున్నానో జ్ఞాపకము చేసికోమని ప్రార్థనచేస్తాడు. దేవుడు అతని కన్నీటి ప్రార్థన ఆలకించి వెంటనే వాగ్దానమిస్తాడు. అతడిని బాగుచేస్తాడు. ఆరోగ్యము, ఆయుష్షునిస్తాడు.

**"ఆ దినములలో హిజ్కియాకు మరణకరమైన రోగము కలుగగా, ఆమోజు కుమారుడును ప్రవక్తయునైన యెషయా అతనియొద్దకు వచ్చి –నీవు మరణమవుచున్నావు, బ్రదుకవు గనుక నీవు నీ యిల్లు చక్కబెట్టుకొనుమని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పగా, అతడు తన ముఖము గోడతట్టు త్రిప్పుకొని యెహోవా, యథార్థ హృదయుడనై, సత్యముతో నీ సన్నిధిని నేనెట్లు నడుచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో కృపతో జ్ఞాపకము చేసికొనుమని హిజ్కియా కన్నీళ్లు విడుచుచు యెహోవాను ప్రార్థించెను. యెషయా నడిమిశాలలో నుండి అవతలకు వెళ్లక మునుపే యెహోవా వాక్కు అతనికి ప్రత్యక్షమై ఈలాగు సెలవిచ్చెను. –నీవు తిరిగి నా ప్రజలకు అధిపతియైన హిజ్కియాయొద్దకు పోయి అతనితో ఇట్లనుము. –నీ పితరుడైన దావీదునకు దేవుడగు యెహోవా నీకు సెలవిచ్చునదేమనగా నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని; నీ ప్రార్థన నేనంగీకరించి యున్నాను; నేను నిన్ను బాగుచేసెదను; మూడవ దినమున నీవు యెహోవా మందిరమునకు ఎక్కి పోవుదువు. ఇంక పదునయిదు సంవత్సరముల ఆయుష్యము నీకిచ్చెదను."**

– 2 రాజులు 20:1–6

హిజ్కియా రాజు దేవుని సన్నిధిలో కన్నీటితో మొఱ్ఱపెట్టి ఈ వాగ్దానమును పొందాడు. దేవుడతని రోగము బాగుచేశాడు. ఇంకా పదిహేను సంవత్సరాల ఆయుష్షునుకూడ పొడిగించాడు. గొప్ప దేవుడు ప్రార్థనలు ఆలకించి జవాబునిచ్చే దేవుడు. మన కన్నీటిని చూచే దేవుడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయ! వాక్యము ధ్యానిస్తున్న నీవు ఈ రోజున దేనికొరకు దేవుని సన్నిధిలో కన్నీటి ప్రార్థన చేస్తున్నావో దేవుడు నీకుకూడ ఈ వాగ్దానమిస్తున్నాడు. దేవుడు తన స్వహస్తాలతో నీ కన్నీటిని తుడిచివేస్తాడు. దుఃఖమునకు ప్రతిగా సంతోషమిచ్చి ఆదరిస్తాడు. నీ అంగలార్పును నాట్యముగా మారుస్తాడు. నిన్ను బాగుచేస్తాడు.

ఒక దినమున ఒక సహోదరి ఎంతో సంతోషముతో సాక్ష్యము చెప్పి దేవుని నామమును మహిమపరచింది. ఆ సహోదరి కొన్ని వారముల క్రితము ఎంతో దుఃఖముతో క్రుంగిపోయి మందిరమునకు వచ్చింది. ఆమె భర్త కొన్ని సంవత్సరముల క్రితమే ఆమెను విడిచి వెళ్లిపోయాడు. కనిపెంచిన కుమారుడు ఎవరినో ప్రేమించి వివాహము చేసికొని చెప్పకుండ ఇల్లు విడిచి వెళ్లిపోయాడట. ఇప్పుడు ఆమెను ఎవరు చూసుకుంటారు, ఎవరు పోషిస్తారు? నేను దిక్కులేని దానినైపోయానని ఏడుస్తూ మందిరమునకు వచ్చింది. నేను ఆ సహోదరి కన్నీటిని తుడిచి ఆదరించి ప్రార్థన చేసి కొంత ఆర్థిక సహాయమందించి ఇంక ఎప్పుడూ ఏడవ వద్దని చెప్పి పంపించాను. దేవుడెంత గొప్ప దేవుడండి. 21 సంవత్సరాల క్రితం విడిచి వెళ్లిపోయిన భర్త ఆ దినమున తిరిగి వచ్చేశాడట. ఆయన రాక ముందు 5000 రూపాయలు ఈమెకు ఎం.ఒ. ద్వారా పంపించాడట. ఎంత గొప్ప కార్యము! ఆ సహోదరి దుఃఖమును అంగలార్పును దేవుడు నాట్యముగా మార్చివేశాడు. దేవునికి స్తోత్రము! హల్లెలూయ!

ఆయన నీవు కన్నీళ్లు విడువడము చూస్తున్నాడు. ఏడు కన్నులు ఏడాత్మలుగలవాడు నిన్ను చూస్తున్నాడు. నీవు దేనికొరకు కన్నీటితో మొఱ్ఱపెడుతున్నావో దేవుడు తప్పకుండ ఆ సమస్యనుండి బాధనుండి దుఃఖమునుండి నిన్ను విడిపిస్తాడు. నిన్ను బాగుచేస్తాడు. నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని. నేను నీ ప్రార్థన అంగీకరించియున్నాను. నేను నిన్ను బాగుచేసెదనని వాగ్దానమిస్తున్నాడు. నీ భర్త మారుమనస్సు పొందాలని నీ బిడ్డలు దీవింపబడాలని, ఆర్థిక ఇబ్బందులు తొలగిపోవాలని, పిల్లల వివాహములకొరకు, ఉద్యోగములకొరకు కన్నీటితో ప్రార్థిస్తున్నావా? నీ అనారోగ్యమునుండి విడుదల పొందాలని ప్రార్థిస్తున్నావా? వైద్యులు నయము కాదని అంటున్నారా? దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు. నీవు కన్నీరు విడుచుట ఆయన చూస్తున్నాడు. నీ ప్రార్థన అంగీకరించి నిన్ను బాగుచేస్తాడు. దేవునికి స్తోత్రము! కొన్ని సం॥ల క్రితము నా మోకాళ్లు బాగా వాచిపోయి కూర్చోవడానికి నిలబడడానికి నడవడానికి ఎంతో కష్టముగా ఉండేది. వైద్యుల దగ్గరకు వెళితే మోకాలు ఆపరేషన్ చేయాలని అన్నారు. నేను దేవుని సన్నిధిలో కన్నీటితో ప్రార్థన చేశాను. దేవా, నీవు నా మోకాళ్ళు ముట్టి బాగుచేస్తే నేను నీ సేవే చేస్తానని దేవునితో నిబంధన చేసికున్నాను. దేవునితట్టు నా ముఖము ఎత్తినప్పుడు ఆయన నన్ను సిగ్గుపడనీయలేదు. నా ప్రార్థన అంగీకరించి నా మోకాళ్లను స్వస్థపరచాడు. నా కాళ్లను లేడికాళ్లవలె మార్చేశాడు. కొన్ని సంవత్సరముల క్రితము అడుగు తీసి అడుగు వేయలేని నేను ఇప్పుడు చకచకా నడుస్తున్నాను. గంటల తరబడి నిలబడి దేవుని వాక్యమందిస్తున్నాను. దేవునికి స్తోత్రం! హల్లెలూయ! మనము కన్నీరు విడుచుట దేవుడు చూస్తున్నాడు. మన ప్రార్థనలు అంగీకరించి మనలను బాగుచేస్తున్నాడు. వారాయనతట్టు చూడగా వారికి వెలుగు కలిగెను. వారి ముఖము లెన్నడును లజ్జింపకపోవును. ఆయనయందు విశ్వాసముంచేవారిని ఆయన ఎన్నడును సిగ్గు పడనియ్యడు. నీవు ఎలాంటి జటిలమైన సమస్యలు ఎదుర్కొంటున్నా ఆయనతట్టు నీ ముఖము త్రిప్పుకొని కన్నీటితో ప్రార్థనచేస్తే ఆయన తప్పకుండ నీ ప్రార్థన ఆలకించి నిన్ను బాగుచేస్తాడు.

## 119. నీ ప్రార్థనలన్నియు యెహోవా సఫలపరచునుగాక.

– కీర్తనలు 20:5

ఎంతో మంచి వాగ్దానము. ప్రార్థించేవారికి ఎంతో ధైర్యమునిచ్చే వాగ్దానము. మనము రకరకాల ప్రార్థనలు చేస్తుంటాము. ఏకాంత ప్రార్థనలు, ఉపవాస ప్రార్థనలు, సహవాసములో అందరు కలిసికట్టుగా ఏకమనస్సుతో చేసే ప్రార్థనలు, ఇద్దరు ముగ్గురు ఏకీభవించి ఒకరికొరకు ఒకరు చేసే ప్రార్థనలు, రాత్రంతా చేసే ప్రార్థనలు, ఉదయకాల ప్రార్థనలు, గదిలో గడియ వేసికొని ఎవరికీ కనబడకుండా చేసే ప్రార్థనలు ఇలా ఎన్నో రకముల ప్రార్థనలు చేస్తుంటాము. ప్రార్థన చేసేవారికి దేవుడిచ్చే వాగ్దానము. ఆయన నీ ప్రార్థనలన్నియు సఫలపరుస్తాడు. పరిశుద్ధ స్థలములోనుండి నీకు సహాయము చేస్తాడు. నిన్ను ఆదుకుంటాడు. నీ ప్రార్థనలన్నియు నెరవేరాలంటే నీ ప్రార్థనలు దైవచిత్తానుసారమైన ప్రార్థనలై యుండాలి. ఏదో కొత్త సినిమా వచ్చింది టికెట్ దొరకాలి అని ప్రార్థిస్తే దేవుడు వినడు. లోకానుసారమైన కోరికలు కాదు, దైవచిత్తానుసారమైన కోరికలు కలిగి ప్రార్థన చేస్తే దేవుడు నీ కోరికను సిద్ధింపజేసి నీ ఆలోచన యావత్తును సఫలపరుస్తాడు. నీ ప్రార్థనలన్నియు యెహోవా సఫలపరుస్తాడు. నీవు ఆరోగ్యముగా ఉండటము దేవుని చిత్తము. నీ పిల్లలు ఆశీర్వదింప బడటము దేవుని చిత్తము. నీ కుటుంబమంతయు రక్షింపబడటము పరలోకములో దేవుని సన్నిధిలో కనబడటము దేవుని చిత్తము. దైవచిత్తానుసారమైన ప్రార్థనలు, నిస్వార్థముగా చేసే ప్రార్థనలన్నీ యెహోవా సఫలపరుస్తాడు. స్వార్థముతో, దురుద్దేశముతోచేసే ప్రార్థనలు దేవుడు వినడు. **"మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరకుటలేదు."** – యాకోబు 4:3

నీ ప్రార్థనలన్నియు యెహోవా సఫలపరచునుగాక అనేది దేవుని వాగ్దానము నేను బ్యాంక్‌లో పనిచేశాను కాబట్టి బాగా తెలుసు. మనము ఏదైనా లోన్‌కొరకు అప్లై చేస్తే ఆ అప్లికేషన్ పరిశీలించి సమాచారమంతయు కరెక్ట్ (సరి) అని తెలిసికున్న తరువాత లోన్ (ఋణము) మంజూరు చేస్తారు. బ్యాంక్‌లో శాంక్షనింగ్ అథారిటీద్వారా ఇదంతా జరుగుతుంది. లోన్ అమౌంట్ ఎక్కువైతే సారీ ఇది శాంక్షన్ చేయడము మా పరిధిలో లేదు. మీరు పైఅధికారి దగ్గరకు వెళ్లండని అంటారు. కాని మన బ్యాంక్ పరలోకములో ఉంది. ఆయన అందరికంటే ఉన్నతాధికారము కలిగిన ప్రభువు. సర్వశక్తిగల దేవుడు సర్వాధికారి. ఆయన జవాబివ్వలేని ఏ ప్రార్థనలేదు. ఆయన నీ ప్రార్థనలన్నీ సఫలపరుస్తాడు.

ఒక కుటుంబము ప్రార్థన చేయించుకోవడానికి నా దగ్గరకు వచ్చింది. వారు ఊరికి వెళ్లినప్పుడు ఇంట్లో బీరువాలో దాచుకున్న నగలు, 70 వేల రూపాయల నగదు ఎవరో దొంగిలించారట. వేసిన తాళము వేసినట్టే ఉంది. కాని అల్మారాలోనుండి నగలు డబ్బు మాయమైపోయాయి. వారెంతో కష్టపడి దాచుకున్నది దొంగల పాలు అయిపోయిందని దుఃఖముతో ప్రార్థన కోరి వచ్చారు. నేను వారికొరకు ప్రార్థన చేశాను. అన్యజనులలో నీవు మహోన్నతుడవవుతానని అన్నావు. గురుతుల బలముచేత సూచక్రియలు మహత్కార్యములచేత నీ వాక్యమును స్థిరపరుస్తానని వాగ్దానము చేశావు. వీరు నీ మహిమ కార్యమును చూడాలని ప్రార్థించాను. కొన్ని నెలల తరువాత ఆ దొంగ దొరికిపోయాడు అని వార్తా పత్రికలో చదివాను. కవాడిగూడలో దొంగతనం చేసి రామ్‌నగర్‌లో మార్వాడీ షాప్‌లో నగలు అమ్ముతుంటే పోలీస్‌వారు పట్టుకున్నారని అతని దగ్గరనుండి దొంగిలించిన నగదు 70,000 రూపాయలు మరియు నగలు స్వాధీనపరచుకొని పోగొట్టుకున్న వారికి అప్పగించారని చదివి దేవుని నామమును మహిమపరచాను. దేవునికి స్తోత్రం! హల్లెలూయ! ప్రార్థనలన్నియు సఫలపరచే దేవుడు మన దేవుడు.

నీ ప్రార్థనలన్నియు యెహోవా సఫలపరుస్తాడు. వాక్యము ధ్యానిస్తున్న నీ ప్రార్థన ఏమైయున్నది. దేవా, నన్ను నీ పరిశుద్ధాత్మతో నింపి నీ సేవలో వాడుకొనుమని ప్రార్థన చేస్తున్నావా? నా పిల్లలు ఆశీర్వదింపబడాలి, అభివృద్ధి పొందాలని ప్రార్థన చేస్తున్నావా? ఆర్థిక ఇబ్బందులు తొలగిపోవాలని ప్రార్థన చేస్తున్నావా? నీ యింటిలో నున్న పాపము శాపము రోగము దారిద్ర్యము తొలగిపోవాలని ప్రార్థిస్తున్నావా? నీ పిల్లలు నీ కుటుంబమంతయు రక్షింపబడాలని ప్రార్థన చేస్తున్నావా? నీ ప్రార్థన ఏదైనా యెహోవా దేవుడు నీ ప్రార్థనలన్నియు సఫలపరుస్తాడు. నీ ప్రార్థనలకు జవాబు ఆలస్యమైనప్పుడు సాతానుడు నీయొద్దకు వచ్చి నీ ప్రార్థనలు దేవుడు వినడు, ఎందుకు ప్రార్థన చేస్తున్నావు అంటూ నిరుత్సాహపరచడానికి క్రుంగదీయడానికి ప్రయత్నించినప్పుడు దేవుని వాక్యముతో వాడిని ఎదిరించాలి. నా ప్రార్థనలన్నియు యెహోవా సఫలపరుస్తాడు. పరిశుద్ధ స్థలములోనుండి ఆయన నాకు సహాయము చేస్తాడని చెప్పాలి. దైవచిత్తానుసారమైన ప్రార్థనలన్నియు ఆయన సఫలపరుస్తాడు. ❀

### 40 రోజుల ఉపవాస ప్రార్థనలు

అమ్మగారు దైవదర్శనంతో దేశము, కుటుంబముల క్షేమముకొరకు ఆరంభించిన 40 రోజుల ఉపవాస ప్రార్థనలు యు.పి.ఎఫ్. ఆధ్వర్యంలో జయకరముగా జరిగినవి. 1 అక్టోబరు 2018న ఆరంభించబడి 9 నవంబర్ 2018 వరకు ప్రతిరోజు ఉ॥ 4 గంటల నుండి ఉ॥ 7 గంటల వరకు, ఉ॥ 10 గంటల నుండి మ॥ 1 గంట వరకు మరియు సా॥ 6 గం॥ల నుండి రా॥ 9 గం॥ల వరకు యు.పి.ఎఫ్. ఆలయంలో ప్రార్థనలు జరిగాయి. ప్రార్థనలవలన మేలు పొందినవారు ప్రతిరోజు తమ సాక్ష్యములను పంచుకొన్నారు. 40 రోజుల ప్రార్థనలు జయకరముగా ముగిసినందున 2018 నవంబర్ 10న కృతజ్ఞతకూడిక ఏర్పాటు జరిగింది. అమ్మగారు "దయచేసి నీ మహిమను నాకు చూపుము." – నిర్గమకాండము 33:18 అనే వర్తమానము అందించారు. ప్రేమవిందు ఏర్పాటు చేయబడింది.

సమస్త ఘనత మహిమ దేవునికే చెల్లునుగాక.!

### దెబోరా స్వరం చందాదారులకు గమనిక

**దెబోరా స్వరం ద్విమాస పత్రిక చందా వివరములు**

**పత్రిక చందా సంవత్సరానికి రూ॥ 100/- మాత్రమే**

మీ చందాను నవీకరించారా? (రెన్యువెల్ చేశారా?)

ఈ పత్రికను గురించి మీ బంధువులకు, తెలిసినవారికి పరిచయము చేయండి. వారి పూర్తి అడ్రస్ మాకు పంపించగలరు.

మీరు పంపవలసిన మా చిరునామా :

**జాయ్ చెరియన్**

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (యు.పి.ఎఫ్)**

**1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ -500 020.**

**ఫోన్ : 040-27624030**

# దేవుని వెయ్యి ఆదేశములు

## 151. "ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి." - మత్తయి 10:8


యేసుప్రభువు మాటలమీద నీ జీవితమును కట్టుకుంటే ఎటువంటి సుడిగాలులు, సుడిగుండాలనైనా ఎదుర్కొనుటకు శక్తి గలిగి యుంటావు. యేసు మాటలు నిన్ను పడకుండా నిలువబెడతాయి. మీరు ఉచితముగా పొందినవి ఉచితముగానే ఇవ్వాలని ప్రభువు చెబుతున్నాడు. **"రోగులను స్వస్థపరచుడి, చనిపోయినవారిని లేపుడి, కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి. ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి."** - మత్తయి 10:8. నీవు ఆరోగ్యము, జ్ఞానము, ధనము, ఆస్తిపాస్తులు, హోదా, అనేక ఆశీర్వాదములను దేవునియొద్దనుండి ఉచితముగా పొందావు. కొందరు నేను చాలా కష్టపడి పైకి వచ్చాను అని చెబుతారు. కాని కష్టపడి పనిచేయడానికి వారికి ఆరోగ్యమును ఇచ్చింది దేవుడే కదా! దేవుడు వారికి వసతులనిచ్చాడు, రాకపోకల్లో కాపాడాడు. ఈ రక్షణ భాగ్యమును దేవుడు నీకు ఉచితముగా ఇచ్చాడు. నీవు రక్షణకొరకు ఏమీ చెల్లించలేదు, కత్తులసాము చేయలేదు, నీటిలో మునిగి తేలలేదు, నిప్పులమీద నడవలేదు. దేవుని కృపద్వారా ఉచితముగా ఈ రక్షణను, ఆత్మవరములను, పరిశుద్ధాత్మశక్తిని పొందావు. నీవు వీటిని ఇతరులకు ఉచితముగానే తెలియజేయాలి. రోగులను స్వస్థపరచాలి, దయ్యములను వెళ్లగొట్టాలి, కుష్ఠరోగులను బాగుచేయాలి, పాపములతో చచ్చినవారిని క్రీస్తుతోకూడ బ్రతికించాలి. కాని వీటన్నిటిని డబ్బుతో ముడిపెట్టకూడదు. కొందరు ప్రార్థనలు చేసిన తర్వాత చెయ్యి చాపుతుంటారు. ఏమైనా ఇస్తారా అని చూస్తుంటారు. అది చాలా తప్పు. నీవు ఉచితంగా పొందిన దేవుని ప్రేమను, శక్తిని ఉచితంగా అందించాలి. ఒకవేళ వారేమైనా విరాళములిస్తే దేవుని సేవకువాడాలి. నీ స్వార్థమును త్యాగము చేసి దైవకార్యములకు వాటిని ఉపయోగించాలి. కొందరు స్వస్థత ప్రార్థనలు చేసి డబ్బును కూడబెట్టుకొని గొప్పవారు కావాలని ప్రయత్నిస్తుంటారు. అలా చేయక నీవు పొందినవన్నీ తిరిగి ప్రజలకు ఉచితంగా ఇవ్వాలి.

**"పనివాడు తన ఆహారమునకు పాత్రుడు కాడా?"** - మత్తయి 10:10. నీవు దేవుని పని చేస్తే దేవుడు నీకు సమృద్ధిగా ఆహారమును, వస్త్రములను ఇస్తాడు. ఆయన సేవచేస్తే నీకు ఏ కొదువ ఉండదు. నీ ప్రతి అక్కరను ఆయనే తీరుస్తాడు. కావున నీ ఉద్దేశము చాలా స్పష్టంగా ఉండాలి. చిత్తశుద్ధితో దేవుని సేవించాలి. లాభసాధనకొరకు దేవునిసేవ చెయ్యొద్దు. ఉచితంగా నీవు పొందిన వెలుగును, ఆశీర్వాదాలను ప్రజలకు అందించి డబ్బుకొరకు ఎదురుచూడకూడదు. ప్రభువు నన్ను సేవకు పిలిచినప్పటినుండి, ఆరంభదినాలనుండి ఇప్పటివరకు శ్రీమంతుడైన దేవుడు నాకు సహాయం చేస్తున్నాడు. సంచులు పట్టి కానుక అడగడం, పాటపాడినప్పుడు అందరూ వచ్చి కానుక వేయాలనే ఈ దర్శనము నేను పొందలేదు. మీరు భిక్షం వేసినట్లు దేవునికి ఇవ్వకూడదు. దేవునికి ఉత్సాహంగా ఇవ్వాలి. దేవుని మనః స్ఫూర్తిగా ప్రేమించాలి. హృదయపూర్వకంగా కానుకలు చెల్లించాలి. అలాగే వాక్యం విత్తేవారు ఏ స్వార్థం లేకుండా విత్తాలి. దైవకార్యాలు చేయడం వ్యాపారం కాదు. పవిత్రమైనకార్యం కాబట్టి పవిత్రంగా చేయాలి. డబ్బుతో దీన్ని ముడిపెడితే శాపగ్రస్తులౌతారు. సేవకులు గృహాలకు వెళ్లి ప్రార్థనలు చేసి వారేదైనా ఇవ్వాలని ఆశించవద్దు. నీవు ఉచితంగా పొందావు గనుక ఉచితంగానే ఇవ్వడమును నేర్చుకోవాలి. అప్పుడు దేవుడు నిన్ను సమృద్ధిగా దీవిస్తాడు.

## 152. "ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి." - ఫిలిప్పీ 4:4

నీవు క్రైస్తవునిగా ఈ లోకములో ఉన్నావంటే ఇతరులు నీలో ఆనందమును చూడాలి. నీవు సంకటసమయములోనైనా, ఆనందసమయంలోనైనా ఒకేరీతిగా ఉండి ప్రభువులో ఆనందించాలి. ప్రభువు ఉన్నాడని, ఆయనకు అన్నింటిమీద అధికారము ఉందని, ఆయన ఆధీనంలో నేనున్నానని, ఆయన నాకు మేలు చేస్తాడని విశ్వాసము ఉన్నప్పుడే ప్రతికూలతలోకూడ సంతోషించడానికి, ప్రభువులో ఆనందించడానికి నీకు సాధ్యమౌతుంది. పౌలు భక్తుడు ఈ మాటలు చెప్పినప్పుడు సంకెళ్లలో ఉన్నాడు. ఆయనకు ఏ సుఖములేదు. క్లిష్టపరిస్థితిలో ఉండి ప్రభువులో ఆనందిస్తూ మీరును ఆనందించమని అనుభవపూర్వకంగా చెబుతున్నాడు. బాహ్యంగా ఉన్నటువంటి ప్రతికూలతల వలన హృదయంలోని సంతోషాన్ని చెదరగొట్టడానికి వీలుకాదు. బాహ్యంగా ఎన్ని తుపానులు, బాధలు ఉన్నా హృదయంలో గొప్ప సమాధానం, సంతోషం కలిగియుండాలి. యేసుప్రభువు నీ హృదయంలో ఉండడంద్వారా ఆ సంతోషం లభిస్తుంది. దాన్ని అపహరించడానికి ఎవరికీ వీలుకాదు. ఆ సంతోషం నిన్ను అన్ని పరిస్థితుల్లోను నెమ్మదిగా ఉంచుతుంది. కావున ఎల్లప్పుడు ప్రభువునందు ఆనందించాలి.

**"యెహోవానుబట్టి సంతోషించుము ఆయన నీ హృదయవాంఛలను తీర్చును."** - కీర్తనలు 37:4. నీవు దేవునిలో ఆనందించినప్పుడే దేవుడు నీ హృదయాభిలాషలను తీరుస్తాడు. **"అంజూరపు చెట్లు పూయకుండినను ద్రాక్షచెట్లు ఫలింపకపోయినను ఒలీవచెట్లు కాపులేకయుండినను చేనిలోని పైరు పంటకు రాకపోయినను గొఱ్ఱెలు దొడ్డిలో లేకపోయినను సాలలో పశువులు లేకపోయినను నేను యెహోవాయందు ఆనందించెదను. నా రక్షణకర్తయైన నా దేవునియందు నేను సంతోషించెదను. ప్రభువగు యెహోవాయే నాకు బలము ఆయన నా కాళ్లను లేడికాళ్లవలె చేయును ఉన్నతస్థలములమీద ఆయన నన్ను నడవచేయును."** - హబక్కూకు 3:17-19. అంజూరపు పండ్లయందు, ఒలీవచెట్లయందు, దొడ్డిలోని గొఱ్ఱెలయందు, సాలలోని పశువులయందు, చేనిలోని పంటయందు నా సంతోషము ఆధారపడిలేదు. నా సంతోషము దేవునిలో ఉంది, ఆయనే నా బలము అని హబక్కూకు అంటున్నాడు. విశ్వాసులు బ్యాంక్‌లో డబ్బుంటే, ఒంట్లో ఆరోగ్యం ఉంటే, పిల్లలందరు చక్కగా చదువుకుంటే, భార్యా భర్తలు కలిసి ఉంటేనే సంతోషిస్తాము అని అనుకోకూడదు. దేవుని బిడ్డలు ఏమి ఉన్నా, ఏమిలేకున్నా సంతోషంగా ఉండాలి. ఎందుకంటే ప్రభువే మీకు బలమును, సంతోషమునై యున్నాడు. కావున విశ్వాసి ప్రతి సమయంలో దేవునియందు ఆనందించాలి, దేవుని కొనియాడాలి. విశ్వాసి ఎల్లప్పుడు దేవునియందే గురిపెట్టుకోవాలి. నీవు పరిస్థితులతట్టు కాక, దేవునితట్టు చూస్తూ నీ ప్రయాణం కొనసాగించాలి. నిన్ను భయపెట్టే కార్యాలు, నిన్ను కలవరపెట్టే కార్యాలతట్టు నీవు చూడవద్దు. **"సదాకాలము యెహోవాయందు నా గురి నిలుపుచున్నాను. ఆయన నా కుడి పార్శ్వమందు ఉన్నాడు గనుక నేను కదల్చబడను. అందువలన నా హృదయము సంతోషించుచున్నది నా ఆత్మ హర్షించుచున్నది నా శరీరము కూడ సురక్షితముగా నివసించుచున్నది."** - కీర్తనలు 16:8,9. కావున ఈ లోకరీతిగా ఉన్న కార్యములమీద కాక, నీ గురి యెహోవామీద ఉంచాలి. ఆయన నా కుడి పార్శ్వమందు ఉన్నాడు గనుక నేను కదల్చబడను. నా హృదయం నిబ్బరంగా, స్థిరంగా ఉంది. అందుకే నేను సంతోషించుచున్నానని కీర్తనకారుడు అంటున్నాడు. కావున నీవు ఎల్లప్పుడు ప్రభువునందు ఆనందించాలి. నీవు ప్రభువులో ఆనందిస్తే ఆయన నీ సర్వశరీరమునకు ఆరోగ్యమునిచ్చి నిన్ను కాపాడుతాడు.





"దూత - మరియా భయపడకుము దేవునివలన నీవు కృపపొందితివి." - లూకా 1:30

# దేవుడు చేసిన అద్భుతకార్యములు

**1. మీనా కుమారి, హైదరాబాద్:** నేను 2014వ సంవత్సరమునుండి ఈ సంఘానికి వస్తున్నాను. నేను మా తమ్ముని కుమార్తెకొరకు సంపూర్ణరాత్రి ప్రార్థనలో ప్రార్థన విన్నపము వ్రాసిచ్చాను. ఆమె వివాహమైన 10 నెలలకే భార్యాభర్తలు విడిపోయారు. చాలా గొడవలైనవి. నేను ఆ కుటుంబము కట్టబడాలని ప్రార్థనలో పెట్టాను. సంపూర్ణరాత్రి ప్రార్థనలో ఆ విన్నపము మీద అమ్మగారు చేతులుంచి ప్రార్థించారు. దేవునికృపవలన వారి కుటుంబము కట్టబడింది. ఆమె ఇప్పుడు గర్భవతి. ఇది దేవుడు చేసిన గొప్పమేలు. సంఘములో ఎన్నోసార్లు ప్రార్థన విన్నపము ఇచ్చాను. 10 నెలల్లోనే విడిపోయిన కుటుంబము తిరిగి 5 నెలల్లో కట్టబడింది. మరియు 29.08.2018, బుధవారము రాత్రి సంగీత్ థియేటర్, సికింద్రాబాద్ క్రాస్‌రోడ్స్‌లో నాకు యాక్సిడెంట్ జరిగింది. దేవుడు నాకు ఏ దెబ్బలు తగులకుండా కాపాడాడు. నేను క్షేమంగా ఉన్నానంటే అది కేవలం దేవుని ఆశీర్వాదం, అమ్మగారి ప్రార్థన, అమ్మగారు సంఘంలోని ప్రతి ఒక్కరికొరకు, వారిని కాచికాపాడమని ఎప్పుడూ ప్రార్థిస్తారు. దేవుని నామమునకే మహిమ కలుగునుగాక. అమ్మగారికి వందనములు.

**2. స్వర్ణ జయంతి:** మా అత్తకి షుగర్ ఎక్కువ అవ్వడంవలన చేతికి ఇన్ఫెక్షన్ అయ్యింది. మొదట వాపు వస్తే మందులు తీసికున్నాము. అది ఇంకా ఎక్కువైపోయి మొత్తం ఇన్ఫెక్షన్ పెరిగిపోయింది. డాక్టర్స్ దగ్గరికి వెళ్తే చేయి తీసేయాలని చెప్పారు. ఆదివారము యు.పి.ఎఫ్. ఆలయానికి వచ్చి అమ్మగారితో ప్రార్థన చేయించి ప్రార్థన విన్నపము వ్రాసి వెళ్లాము. దేవుడు కృపచూపాడు. తరువాత హాస్పిటల్‌కు వెళ్తే డాక్టర్స్ ఏమీ కాదు తగ్గిపోతుందని చెప్పారు. దేవుడు ఎంతో గొప్ప అద్భుతకార్యం చేశాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**3. నాగేశ్వరరావు, వరంగల్ జిల్లా:** నేను ఈ సంఘానికి 2011వ సంవత్సరమునుండి వస్తున్నాను. 2018 జూన్‌లో మా తల్లికి బ్రెయిన్‌లో ట్యూమర్ వచ్చింది. దానిగూర్చి చాలా ఇబ్బంది అయ్యింది. నా కంపెనీ తరపున ఈ.ఎస్.ఐ.లో చూపించాము. గత ఆరు నెలలనుండి నొప్పితో చాలా అవస్థపడింది. కుడివైపు చెంపభాగమంతా నొప్పి వస్తుండేది. మామూలుగా ఆమె పన్ను పీకించుకున్నందున నొప్పి వస్తుందేమోనని దంతవైద్యునికి చూపించి 6 నెలలు మందులు వాడాము. కాని ఆ నొప్పి తీవ్రత బాగా పెరిగిపోతే నేను హైద్రాబాద్‌కి తెచ్చి దంతవైద్యునికి చూపించాను. మందులు వాడినాగాని నొప్పి తగ్గలేదు. తర్వాత దానికారణం కనుక్కొని బ్రెయిన్‌లోని నరంనుండి నొప్పి వస్తుందని డాక్టరు న్యూరాలజిస్ట్‌ను సంప్రదించమని చెప్పారు. మేము అక్కడ చూపించినప్పుడు వాళ్లు సీరియస్ ప్రాబ్లమ్ అని వెంటనే సిటి న్యూరో సెంటర్, బంజారాహిల్స్‌కు రిఫర్ చేశారు. అక్కడ ఎం.ఆర్.ఐ. స్కాన్‌లో బ్రెయిన్‌లో ట్యూమర్ ఉందని నిర్ధారించబడింది. వెంటనే ఆపరేషన్ చేశారు. ఇది చాలా త్వరగా జరగడంవలన మా తల్లికి ఏమీ కాకుండా ప్రాణాపాయస్థితినుండి తప్పింపబడింది. దేవుడు చేసిన ఈ గొప్ప కార్యమునకై దేవునికి స్తోత్రములు.

**4. లలిత, రెడ్‌హిల్స్:** నేను 2016వ సంవత్సరమునుండి యు.పి.ఎఫ్.కు వస్తున్నాను. మే 27,2018న నా భర్తకి తీవ్రమైన గుండెనొప్పి వచ్చింది. అది ఎల్.బి.బి.బి (లెఫ్ట్ బండిల్ బ్రాంచ్ బ్లాక్) అని నిర్ధారణ అయ్యింది. హాస్పిటల్‌లో చూపిస్తే వారు చెప్పింది విని చాలా బాధ పడ్డాము యు.పి.ఎఫ్. ప్రార్థన గోపురానికి ఫోన్ చేసి ప్రార్థన చేయించుకొన్నాము. సంఘము ప్రార్థించారు. ఆంజియోగ్రామ్ చేసి తప్పకుండా సర్జరీ చేయాలన్నారు. అతను ఆరోగ్యంగా ఉంటాడు; ఏ చెడు అలవాట్లులేవు. కాని మల్టిపుల్ బ్లాక్స్ అని వచ్చాయి. డాక్టర్‌ని అడిగినప్పుడు ఒక్కోసారి టెన్షన్, స్ట్రెస్‌వల్లకూడా వస్తాయన్నారు. ఏమీకాదు, కాని చిన్నవయస్సులో వచ్చింది. సర్జరీ చేయొచ్చు అన్నారు. మేము చాలా భయంకరమైన బాధ అనుభవించాము. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదు. మల్టిపుల్ బ్లాక్స్ అంటే 4 బ్లాక్స్‌వరకు చెయ్యొచ్చు కాని 5వ బ్లాక్ చేయాలంటే చాలా కష్టం అయినప్పటికీ నిమ్స్‌లో డాక్టర్స్ చేస్తామని చెప్పారు. మేము పరిస్థితి చెప్పలేము కాని సర్జరీ అయితే చేస్తామన్నారు. మేము సరే అని చెప్పి ప్రార్థన గోపురంలో ప్రేయర్ రిక్వెస్ట్ ఇచ్చి అందరితో ప్రార్థన చేయించాము. దేవుని దయవలన 27 మే నుండి 2018 జూన్ 11 లో అతనికి సి.ఎ.బి.జి. (కరోనరి ఆర్టరీ బైపాస్ (గ్రాఫ్ట్) చేశారు. బైపాస్ గ్రాఫింగ్ అయ్యాక ఎలా ఉంటుందో అని భయపడ్డాము. అనేకసార్లు విశ్వాసాన్ని కోల్పోయి ఎలా ఉంటుందో అని అనుకున్నప్పుడు దేవుడు అన్ని విషయాల్లో సహాయం చేశాడు. 13.05.2018 2వ శనివారము యు.పి.ఎఫ్. ఉపవాస ప్రార్థనకు వచ్చి వాగ్దానము తీసికున్నప్పుడు **"నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యము నెరవేర్చును."** - కీర్తనలు 37:5 ద్వారా దేవుడు నాతో మాట్లాడాడు. నిమ్స్ హాస్పిటల్‌లో ఉన్నప్పుడు 2018 మే-జూన్ నెలల్లో సిస్టర్స్ రూంలో ఇదే వాగ్దానముద్వారా నాతో మాట్లాడావు కాబట్టి నా మార్గాలను నీకే అప్పగిస్తున్నాను మీరే నా భర్తను స్వస్థపరచండని దేవుని ప్రార్థించినప్పుడు దేవుడు ఆపరేషన్ విజయవంతము చేశాడు. డాక్టర్లు సర్జరీ తర్వాత 48 గంటలవరకు మేమేమీ చెప్పలేమన్నప్పుడు యు.పి.ఎఫ్.కు ఫోన్‌చేసి ప్రార్థన చేయించుకొన్నాము. ప్రార్థన వీరులు, సంఘమంతా ప్రార్థించారు. దేవుడు ఇంతవరకు కాపాడాడు. ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నాడు. అంతేకాదు ఆత్మీయంగా బలపడుటకు దేవుడు మాకు మంచి సంఘాన్ని ఇచ్చాడు. నా జీవితంలో దేవుడు చేసిన ఈ గొప్పకార్యాలకై దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**5. జయకుమారి, మెహిదిపట్నము:** అమ్మగారి వాక్యం నిత్యము వింటూ ఎంతో బలపడుచున్నాను. మా స్వస్థలం విజయవాడ. మేము ఇక్కడికి వచ్చి 4 సంవత్సరాలు అవుతుంది. 2016 అక్టోబరులో ఓ ఆదివారము వచ్చి ఆరాధనలో పాల్గొన్నాము. అమ్మగారిని కలిసే ధన్యత దేవుడు నాకు ఇచ్చాడు. అమ్మగారు యు.పి.ఎఫ్.లో జరిగే 3 రోజుల ప్రార్థనకు ఆహ్వానిస్తే మా కుమార్తె నేను పాల్గొన్నాము. నాకు వివాహం జరిగి 31 సంవత్సరాలు. నేను ప్రతి నిత్యం నా భర్త విడుదలకొరకు ప్రార్థించాను. అతను త్రాగుతాడు. త్రాగుడు, సిగరెట్‌నుండి విడుదలకొరకు ప్రార్థించాను. అమ్మగారు వేకువజామున 4 గంటలకు లేచి ప్రార్థించమన్నప్పుడు నేనొక నిర్ణయం తీసికున్నాను. దానియేలు 21 రోజులు ప్రార్థిస్తే దేవుడు అతని ప్రార్థన ఆలకించాడు. నేనూ అలా ప్రార్థిస్తాను. నాకు అట్టి విశ్వాసం దయచేసి నా కుటుంబములో ఒక అద్భుతం జరిగించమని ప్రార్థించినప్పుడు దేవుడు 17వ రోజునే ఓ కార్యం చూపించాడు. ఆయనకు ఒక అస్వస్థత వస్తే గాని ఇది జరగదని అతనికి అస్వస్థత కలుగజేశాడు. అతనికి ఒక వాల్వు బ్లాక్ అయిపోయిందన్నారు. అప్పుడు తెల్లవారుజామున ఆసుపత్రికి తీసికెళ్లాము. అక్కడ బాగవ్వలేదు. మరో ఆసుపత్రికి రిఫర్ చేశారు అక్కడ డాక్టర్స్ హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే సూచనలు ఉన్నాయి. స్టెంట్ వేయాలా? ఇంజెక్షన్ ఇవ్వాలా? అని అడిగారు. ఇంజెక్షన్ అయితే రూ. 40,000/- అవుతుంది. స్టెంట్ వేస్తే నయం అవుతుంది. వాల్వు బ్లాక్ అయ్యిందని చెప్పారు. ఇంజక్షన్ చేయిస్తే ఆయన త్రాగుతారు గనుక మరల వస్తుందని చెప్పారు. మేము కేర్ హాస్పిటల్‌కు తీసికెళ్లాము. వాళ్లు రిపోర్ట్స్ చూసి వెంటనే స్టెంట్ వేశారు. అయితే అప్పటినుండి నా భర్త సిగరెట్, త్రాగుడు మానేశారు. అమ్మగారి మాటలు మమ్మునెంతో బలపరచినవి. ఈ సహవాసంలో ఎంతో ఆనందం పొందుతున్నాము. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**6. మౌనిక లాల్‌బజార్:** నాకు వివాహమై రెండు సంవత్సరములు అవుతుంది. నేను థైరాయిడ్ సమస్యతో బాధపడ్డాను. 2 సంవత్సరాలు మాకు పిల్లలు కలుగలేదు. 2 సంవత్సరాలుగా అమ్మగారి వాక్యము విని ప్రేరేపించబడి 31.01.2018న సంపూర్ణరాత్రి ప్రార్థనకు వచ్చాను. ఆరోజు "ఎవరైతే పిల్లలకోసం ఎదురుచూస్తున్నారో వారికి దేవుడు పిల్లలను ఇవ్వబోతున్నాడు" అనే ప్రవచనం చెప్పారు. మరియు 19.02.2018 నుండి 30.03.2018 వరకు జరిగిన 40 రోజుల సిలువధ్యానాల్లో అమ్మగారితో ప్రార్థన చేయించు

కొన్నాను. అమ్మా, నాకు ఇలా సమస్య ఉందని చెబితే –ఏమీ కాదు బిడ్డా! నీకు అన్నీ తగ్గిపోతాయి అని కడుపుపై చెయ్యిపెట్టి ప్రార్థన చేశారు. అలా క్రమంగా సంపూర్ణరాత్రి ప్రార్థనకు వస్తుంటే మే 2018లో నాకు **"నీమధ్యను నీ పిల్లలను ఆశీర్వదించియున్నాడు"** – కీర్తనలు 147:13 అనే వాగ్దానము వచ్చింది. దేవుడు నన్ను దర్శించిన కాలం నాకు తెలియదుగాని అప్పుడు నేను టెస్ట్ చేసికున్నప్పుడు ప్రెగ్నెంట్ అని వచ్చింది. అప్పటికి మూడు నెలలు. నేను నా ఉద్యోగ నిమిత్తం 5,6 అంతస్తులు ఎక్కినప్పటికి దేవుడు ఇప్పటివరకు నన్ను కాపాడాడు. 26.09.18 నాటికి నాకు ఆరు నెలలు నిండి 7వ నెల వచ్చింది. దేవుడు ఇప్పటివరకు మంచి ఆరోగ్యం ఇచ్చి దేవుడు ఇచ్చిన వాగ్దానము నా జీవితంలో నెరవేర్చాడు. సంపూర్ణరాత్రి ప్రార్థనద్వారా దేవుడుచేసిన కార్యాలు నేను మాటల్లో చెప్పలేను. నా జీవితంలో దేవుడుచేసిన ఈ కార్యం ఎంతో గొప్పది. నేను చాలా మందులు వాడాను. కాని ఫలితం లేకపోయింది. అమ్మగారి ప్రార్థన విని నాకు గర్భఫలం ఇచ్చిన దేవునికే మహిమ కలుగునుగాక. ప్రార్థించి వాక్యంతో నన్ను ధైర్యపరచిన అమ్మగారికి నా వందనములు.

**7. చంటి, నారాయణగూడ:** నేను కమర్షియల్ టాక్స్ ఆఫీస్‌లో పని చేస్తున్నాను. మాకు 2018వ సంవత్సరము మధ్యలో ట్రాన్స్‌ఫర్స్ వస్తున్నాయని జి.ఓ. (గవర్నమెంట్ ఆర్డర్) విడుదలైంది. 2 సంవత్సరాల అనుభవం ఉన్న వారిని ట్రాన్స్‌ఫర్స్ చేస్తామన్నారు. దీనికన్నాముందు అధికారుల నుండి గైడ్‌లైన్స్ వచ్చాయి, తప్పక మీరు వెళ్లిపోవాలి అని అర్హులైనవారితో అన్నారు. అందులో నేనూ ఉన్నాను. 2 నెలలుగా ఈ విషయమై కలవరపడ్డాను. దేవుడు నాయెడల కృపచూపాడు. ఎ1 జి.ఓ. వచ్చింది. దాని ప్రకారం సీనియర్ అసిస్టెంట్స్, జూనియర్ అసిస్టెంట్స్ అదే ప్రాంతంలో ట్రాన్స్‌ఫర్స్ పెట్టుకోవచ్చని చెప్పారు. మా యజమానురాలుకూడా నీవు ఇక్కడే పనిచేయి అని చెప్పారు. దేవుని కృపనుబట్టి నాకు అదే డివిజన్‌కి ట్రాన్స్‌ఫర్ ఇచ్చారు. మరియు నేను మొదట యు.పి.ఎఫ్. సంఘానికి నా అప్పులు తీరాలని వచ్చాను. అమ్మగారిని కలిసి అడిగితే ప్రతిరోజు యు.పి.ఎఫ్. ఆలయానికి వచ్చి గంటసేపు దేవుని స్తుతించు ప్రార్థించు అని చెప్పారు. అలా చేసినప్పుడు నా అప్పులన్నీ తీరిపోయినవి. దేవునికి స్తోత్రములు. ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**8. చందవేణి, వారాసిగూడ:** 7.9.18న ఆకస్మాత్తుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో నేను చనిపోవలసినది గాని దేవుని కృప, అమ్మగారి ప్రార్థనల వలన సజీవులలెక్కలో ఉన్నాను. 7.9.2018న మా తల్లికి ఆరోగ్యం బాగోలేదని నేను, నా భర్త విజయవాడకు వెళ్లాక మేము ఇంటికి వెళ్లడానికి బస్‌కోసం ఎదురుచూస్తున్నాము. బస్ ఆలస్యమైనందున టాటా మ్యాజిక్ (ఫోర్‌వీలర్) ఎక్కాము. సగం దూరం వచ్చాక రోడ్డుపై గేదెలు అడ్డము వచ్చాయి. డ్రైవర్ వేగంగా వాటిని గుద్దేశాడు. అవి చనిపోయినవి. ఆ కుదుపుకు లోపలున్న మేమందరం ఏం జరిగిందో గ్రహించలేదు. క్షణాల్లో ప్రమాదం జరిగిపోయింది. నేను కళ్లు తెరచి చూస్తే రక్తము కారుతుంది. చీరంతా తడిసిపోయింది. అక్కడి వాహనాలన్నీ నిలిచిపోయినవి. అందరు మా చుట్టూ చేరి అందరికి ఫోన్స్ చేస్తున్నారు. వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. 15 నిమిషాలకు అంబులెన్స్ వచ్చింది. వెంటనే విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్‌కు మమ్మును తీసికెళ్లారు. నాకు నుదుట గాయమై 6,7 కుట్లు పడినవి. నా భర్తకైతే ముక్కునుండి రక్తము వచ్చి వాంతులు చేసికున్నాడు. మాతోపాటు మరి ఇద్దరికి గాయాలైనవి. రక్తసిక్తమైన పరిస్థితుల్లో దేవుడు మమ్మును కాపాడాడంటే కేవలం అమ్మగారి ప్రార్థనలే అని చెప్పగలను. ఎందుకంటే మా తల్లిగారికి బాగోలేనప్పుడు అమ్మగారు ఎన్నోసార్లు ప్రార్థన చేశారు. నేను ఇక్కడనుండి అమ్మగారు ప్రార్థించిన ప్రార్థన నూనె తీసికెళ్లాను. డాక్టర్లేమో పరీక్షలు చేసి కిడ్నీల్లో, గుండెలో సమస్య ఉంది. ఈమెకు ఆపరేషన్ చేయడం చాలా కష్టంగా ఉంది. ఆపరేషన్ చేసినా, చేయకపోయినా ఆమె అంతే. కాని ఖచ్చితంగా ఆపరేషన్ చేయాలని చెప్పారు. నా చెల్లి వాళ్లు ఫోన్ చేసి 4.9.2018న అమ్మకు ఆపరేషన్ చేశారు. డాక్టర్లు మీవారెవరైనా ఉంటే పిలుచుకోండి అని చెప్పారు. మీ అమ్మ ఎప్పుడైనా చనిపోవచ్చని మా వద్ద సంతకాలు తీసికున్నారు అని చెప్పారు. అలాంటి సమయంలో అమ్మగారు ఎంతో భారంగా ప్రార్థించారు. అయితే దేవుని కృపవలన ఆమె ఇప్పటికి సజీవంగా ఉంది. ఆమెకు ఏమీకాలేదు. అయితే నాకు యాక్సిడెంట్ జరిగిన వారం తర్వాత నేను కళ్లు తిరిగి పడిపోతూ లేవలేకుండా ఉన్నాను. తెలిసినవాళ్లు చూసి తలకు ఏమైనా బలంగా గాయం తగిలిందేమో, డాక్టర్ దగ్గరికి తీసికెళ్లి స్కానింగ్ తీయించండి అని చెప్పారు. అమ్మగారికి మెసేజ్ పెడితే అమ్మగారు వెంటనే స్పందించి మా బాగోగులు కనుక్కొని నాతో మాట్లాడి ప్రార్థన చేశారు. అమ్మగారి ప్రార్థనవలన మేము అనేకమైన మేళ్లు, స్వస్థతలు, ఈవులు పొందాము. దేవునికే మహిమ కలుగునుగాక. అమ్మగారు ఆగస్ట్ 2018లో ప్రార్థించి ఒక వాగ్దానము ఇచ్చారు. **"అపాయము నీయొద్దకు రాదు."** – కీర్తనలు 91:7 అనే వాగ్దానము నెరవేర్చి ఈ వాగ్దాన ప్రకారం దేవుడు నన్ను నా భర్తను కాపాడి, బ్రతికించాడు. ప్రార్థించిన అమ్మగారికి మా వందనములు.

**9. సంతోషమ్మ, మంగళగిరి:** అమ్మగారి జీవపుమాటలు అనే టి.వి. కార్యక్రమం ప్రతిరోజు చూస్తాను. అమ్మగారి వర్తమానంద్వారా దేవుడు నన్ను బలపరుస్తున్నాడు. నాకు దేవుడుచేసిన మేళ్లు అనేకము. నాకు 10 సంవత్సరాల నుండి జాయింట్ పెయిన్స్ (కీళ్లనొప్పులు) ఉన్నవి. ఒకరోజు అమ్మగారు **"అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది."** – యెషయా 53:5 అని చెప్పారు. యు.పి.ఎఫ్. సహోదరి ఈ వాక్యమును 10 వేల సార్లు వ్రాసి స్వస్థత పొందిందట. నేనుకూడా 10 వేల సార్లు వ్రాస్తే నాకు తగ్గుతుందని విశ్వసించాను. నాకు రుమనైడ్ ఫ్యాక్టర్ పాజిటివ్ వచ్చింది. అది నెగటివ్ రావాలని అనుకొని ధ్యానిస్తూ 10 వేల సార్లు వ్రాశాను. అది పూర్తి అయ్యాక రక్తపరీక్ష చేయించుకొంటే రుమనైడ్ ఫ్యాక్టర్ నెగటివ్ వచ్చింది. తన వాక్కుద్వారా నన్ను స్వస్థపరచిన దేవునికి స్తోత్రములు. అమ్మగారికి నా వందనములు.

**10. శోభ, రాంనగర్:** నేను యు.పి.ఎఫ్.లో జరిగే ప్రతి సంపూర్ణరాత్రి ప్రార్థనకు క్రమంగా వస్తాను. మేము మా తలిదండ్రులకు ఏడుగురు సంతానము. ఐదుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు. నేను చిన్నప్పుడే రక్షింపబడ్డాను. అమ్మగారి తండ్రిగారైన ఎ.ఎస్. మాథ్యూగారు మా పాస్టర్ గారు. మా అమ్మ శారమ్మ ఎం.సి.హెచ్. స్వీపర్ ఉద్యోగం చేస్తూ మమ్మల్ని పోషించేది. నేను చాలా బలహీనంగా ఉండేదాన్ని. ఎన్నో కష్ట నష్టములు ఉండేవి. అయినా దేవుని కృపనుబట్టి నా వివాహము అయ్యింది. దేవుడు మాకు రక్షణ ఇచ్చాడు. దేవుని కృపనుబట్టి మా అందరి వివాహము జరిగింది. చివరి చెల్లి ప్రేమ. ఆమెకు చాలా సంబంధములు వచ్చాయి కాని ఒక్కటి కూడ కుదరలేదు. నేను ప్రతినెల సంపూర్ణరాత్రి ప్రార్థనలో ఆమె వివాహం కొరకు విన్నపము వ్రాసేదాన్ని. నేనూ చాలా బాధపడ్డాను. చాలా సంబంధాలు వచ్చాయి గాని ఏదీ కుదరడం లేదు. మా జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా మా అమ్మ ఒక్కతే మమ్మల్ని నడిపేది. అమ్మగారుకూడా మా చెల్లి వివాహంకొరకు ఎంతో ప్రార్థించారు. సంఘము ప్రార్థించింది. మా అమ్మ వృద్ధురాలు. ఎంతో ఏడ్చేది, ఆమె ఆరోగ్యం బాగోలేక ఊరికే పడిపోయేది. ఎన్నోసార్లు హాస్పిటల్‌లో చూపించాము. ఆమె చనిపోతుందేమో, చెల్లి వివాహం కాదేమో, మాకెవరూ లేరు, అప్పటికే మా తండ్రి చనిపోయాడు. ఎవరూ పట్టించుకోరు. మా అమ్మ ఉన్నప్పుడే ఆమె వివాహం కావాలని ఎప్పుడూ మందిరంలో ఏడ్చి ప్రార్థించేదాన్ని. దేవుని కృపవలన 2018 జూన్ లో చెల్లి వివాహం యు.పి.ఎఫ్. ఆధ్వర్యంలో అమ్మగారు, పాస్టర్ ఎ.ఎం. అబ్రాహాం గారి చేతులమీద జరిగింది. ఈ గొప్ప కార్యం చేసిన దేవాది దేవునికి నా వందనాలు. మరియు మాకు వారాసిగూడ, సికింద్రాబాద్‌లో ఒక ఇల్లు ఉంది. మేము ఆ ఇల్లు అమ్మేశాము. మా అమ్మ చాలా ఏడ్చింది. అప్పుడు అమ్మగారు ఒకమాట అన్నారు. శారమ్మా, నీ ఇల్లు నీకే వస్తుంది అన్నారు. దేవుడు తన సేవకురాలైన అమ్మగారిమాట రూఢిపరచాడు. తిరిగి ఆ ఇల్లు మాకే దక్కింది. మా అమ్మ రిటైర్డ్ అయినప్పుడు అక్కడ చక్కని భవంతి నిర్మించాము. గృహప్రవేశముకి అమ్మగారు వచ్చి మమ్మును ఆశీర్వదించారు. ఇల్లు ఇచ్చి చెల్లి పెళ్లి జరిగించి మాకు రక్షణానాందం ఇచ్చిన దేవాదిదేవునికి నా వందనాలు. మాకొరకు ప్రార్థించిన అమ్మగారికి మా వందనాలు.

**11. కార్తీక్, ఎస్.ఆర్. నగర్:** మా స్వస్థలం మంగళగిరి. నేను ఎస్.ఆర్. నగర్‌లో ఉంటాను. నేను సంవత్సరమునుండి యు.పి.ఎఫ్. సంపూర్ణ రాత్రి ప్రార్థనకు వస్తున్నాను. 29 నవంబర్ 2017, సంపూర్ణ రాత్రి ప్రార్థనలో మా సహోదరి వివాహంకొరకు ప్రార్థన విన్నపము వ్రాశాను. దేవుని కృపనుబట్టి 2018 ఏప్రిల్ లో మా అక్క వివాహం ఘనంగా జరిగింది. అయితే కుటుంబములో శ్రమ రావడంవలన సహాయము, ఓదార్పు లేక ఉన్నాము. అప్పుడు నేను "సంపూర్ణరాత్రి ప్రార్థన"కు వచ్చి ప్రభువు దగ్గర ఒక మనవి చేశాను. ప్రార్థన విన్నపముకూడా వ్రాశాను. దానికి ప్రభువు ఒక జవాబు ఇచ్చాడు. **"నీవు ఆశీర్వాదము పొందుదువు గాక."** - 1 సమూయేలు 26:25 ద్వారా మాట్లాడాడు. దాన్నిబట్టి దేవుని స్తుతించాను. దేవుడు నా మనస్సులో ఒక ఆలోచననిచ్చాడు. ఒక ఉద్దేశముతో నీవు వెళ్తే నీకు సహాయం దొరుకుతుందంటే నేను ఆ సమస్యను ప్రభువు చేతిలోపెట్టి లోన్‌కొరకు అప్లై చేశాను. 2018 జూలై లో నాకు పై వాగ్దానము వచ్చింది. 2018 ఆగస్ట్ 1 న నా పైఅధికారికి పిటిషన్ పెట్టాను నాకు లోన్ శాంక్షన్ చేయమని. అయితే వారు నేను కోరినంత మొత్తం శాంక్షన్ చేయడంలేదని తెలిసింది. తర్వాత నెలలో **"నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదను."** - ఆదికాం.17:2 అనే వాగ్దానము వచ్చింది. ఈ వాగ్దానమునుబట్టి దేవుని స్తుతించాను. దేవుని కృపనుబట్టి 2018 సెప్టెంబర్‌లో నాకు ఎంత కావాలో అంత మొత్తము లోన్ శాంక్షన్ అయ్యింది. దేవుడు అద్భుతముగా సహాయము చేసి నెమ్మది ఇచ్చిన దేవునికి స్తోత్రము. అమ్మగారికి వందనములు.

**12. ఎన్. ప్రణయ, అల్వాల్:** నేను 2017 జూలై నుండి యు.పి.ఎఫ్. సంఘానికి వస్తున్నాను. నేను కీ.శే. ప్రభుదాస్, సి.ఎస్.ఐ. చర్చ్ పాస్టర్ కుమార్తెను. మానాన్న తరచూ అమ్మగారి దగ్గరనుండి అమ్మగారి వర్తమానముల క్యాసెట్స్ తీసికొని నా దగ్గరికి వచ్చేవారు. ఆ క్యాసెట్స్‌ద్వారా నేను చాలా బలపడి ఆత్మీయంగా ఎదుగుతున్నాను. ప్రార్థన బలహీనమైనప్పుడు యూట్యూబ్‌లో వర్తమానములు విని యు.పి.ఎఫ్.కు వచ్చి అమ్మగారు వ్రాసిన హృదయపరీక్ష ఇతర పుస్తకాలన్నీ చదివి ఆత్మీయంగా బలపడ్డాను. మా కుమారుడు బి.టెక్. చదివాడు కాని సివిల్స్‌కు సిద్ధపడుతానని నిర్లక్ష్యం చేస్తూ ఉద్యోగం చేయకుండా ఏదో ఒకటి చెప్పేవాడు. నేను ఎంతో కన్నీటి ప్రార్థన చేశాను. యు.పి.ఎఫ్.కు వచ్చిన 2 నెలలో అతనికి ఆపిల్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. అది వచ్చాక అతను ఆ ఉద్యోగాన్నిబట్టి సంతృప్తి చెందలేదు. నేను ఇంకా ప్రార్థిస్తున్నాను. అప్పుడు బెంగుళూరులో టెక్ మహీంద్రలో ఉద్యోగం వచ్చింది. తర్వాత మా అమ్మాయి వివాహంకొరకు అమ్మగారితో ప్రార్థన చేయించుకొన్నాను. 3 సార్లు ప్రార్థన చేయించుకొన్నాక ఒకసారి దగ్గరికి పిలిచి – నీవేమి భయపడొద్దమ్మా, నీవు దైవజనుని కూతురువికదా! చాలా ధైర్యంగా ఉండాలి. అమ్మాయికి మంచి సంబంధం వస్తుంది. నీవు అసలే భయపడొద్దని చెప్పారు. ఎన్ని సంబంధాలు వచ్చినా అమ్మాయికి సంబంధం కుదరలేదు. జూలై 2018లో సంపూర్ణ రాత్రి ప్రార్థనలో కన్నీళ్లతో ప్రార్థిస్తున్నాను. ఆ రోజు **"నీ దుఃఖదినములు సమాప్తములగును."** - యెషయా 60:20 అనే వాగ్దానము వచ్చింది. ఆ తర్వాతి 2018 ఆగస్ట్ నెలలో అమ్మాయి పెళ్లి కుదిరింది. మంచి సంబంధము వచ్చి 29.08.2018లో సి.ఎస్.ఐ. వెస్లీ చర్చ్, క్లాక్‌టవర్, సికింద్రాబాద్‌లో వివాహము ఘనంగా జరిగింది. ఆ సమయంలో చాలా వర్షాలు పడుతున్నవి. ప్రార్థించినప్పుడు అన్ని రోజులు వర్షం పడింది గాని ఆ రోజున మాత్రం ఎండ వచ్చి కొంచెంకూడా వర్షం పడలేదు. ప్రభువు ప్రతి విషయంలో నాకు తోడై ఉండి అన్నివిషయాల్లో నన్ను ముందుకు నడిపించాడు. దేవుని నామమునకే మహిమ కలుగునుగాక. అమ్మగారికి వందనములు.

**13. ఝాన్సీ:** 2014వ సంవత్సరంలో యు.పి.ఎఫ్. మందిరమునుండి వివాహ సంబంధము కుదిరి వివాహము మంగళకరంగా జరిగింది. యు.పి.ఎఫ్. మందిరములో ఎంతో ఆత్మీయంగా బలపడ్డాను. తర్వాత మా వైవాహిక జీవితంలో నాకు, నా భర్తకు మధ్య ఎన్నో భేదాభిప్రాయాలు ఉన్నప్పుడు అమ్మగారు ప్రార్థించి వాక్యంతో హెచ్చరించారు. దేవుని కృపవలన మేము ఇప్పుడు కలసి ఉంటున్నాము. అదేరీతిగా మంచి ఉద్యోగముకొరకు అనేక కంపెనీల్లో ప్రయత్నిస్తూ ఎదురుచూస్తున్నప్పుడు అద్భుతముగా మంచి కంపెనీలో ఉద్యోగము పొందాను. దేవునికి మహిమకలుగును గాక. అమ్మగారికి వందనములు.

**14. దర్శి శారద, రాంనగర్:** నేను 2018 సెప్టెంబర్ చివరివారంలో వారంరోజులు భయంకరమైన జ్వరము, నీరసంతో బాధపడ్డాను. లేవలేనిస్థితి, ఏం చేస్తానో తెలియకుండా ఉన్నాను. మాత్ర వేసికున్నా బయటకు (వాంతి) వచ్చేస్తుంది. ఆరోగ్యంగా ఉన్నా, లేకున్నా ప్రతిరోజు ప్రార్థననూనె (యేసురక్తం) త్రాగడం మా కుటుంబ సభ్యులందరికి అలవాటు. అలాగు నేను అమ్మగారితో ప్రార్థన చేయించుకొని ప్రార్థననూనె త్రాగి ఇక మాత్రలు తీసికోలేదు. తర్వాత జ్వరం తగ్గింది గాని నీరసం భయంకరముగా ఉంది. పరీక్షలు చేయిస్తే రిపోర్ట్స్‌లో ఏమిలేదు. దేవుడు అపాయం తప్పించాడు. యేసురక్తము ప్రతి రోగమునుండి స్వస్థతనిస్తుంది. దేవా, నీ రక్త ప్రభావంచేత నన్ను స్వస్థపరచి సాక్షిగా ఉంచమని ప్రార్థించాను. దేవుడు స్వస్థపరచి సాక్షిగా ఉంచాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**15. జ్యోతి:** నేను 2 సంవత్సరాలనుండి స్కిన్ అలర్జీతో బాధపడుతున్నాను. ఎలా తగ్గుతుందో అనుకొన్నాను. హాస్పిటల్‌కి వెళ్లినా తగ్గలేదు. అక్కడికక్కడ తిరిగి డాక్టర్స్‌కి చూపించుకొని మందులు వాడినా తగ్గలేదు. యు.పి.ఎఫ్. మందిరానికి వచ్చి బాధతో ప్రార్థించుకున్నాను. ఒకరోజు "నీ యొద్దనుండి సర్వరోగములను తొలగించెదను" అనే వాగ్దానము వచ్చింది. ఆ వాగ్దానంతో రోజూ ప్రార్థించాను. దేవుడు అద్భుతంగా నాకు స్వస్థతనిచ్చాడు. 2018 జూలైలో స్కిన్ అలర్జీ తగ్గింది. మరియు మా నాన్నకు ఆరోగ్యము బాగోలేదు. ఆ కారణంగా ఆయన 4 నెలలు ఉద్యోగానికి వెళ్లలేదు. మాకు చాలా బాధ, భయము ఉండేది. ఏమైనా అయిపోతుందేమో అన్న భయముతో దేవుని నమ్మాము. 21 రోజులు ఉదయకాల ప్రార్థనలో ప్రార్థించాము. పాస్టర్లు ప్రార్థించారు. ఎంతో భయపడ్డాము గాని దేవుని దయవలన అన్నీ చక్కగా జరిగినవి. మా నాన్న మందిరానికి వచ్చి మందిరంలో కూర్చున్నాడు. దేవుడు బాగుచేస్తాడు, స్వస్థపరుస్తాడని చెప్పాము. దేవుడు మా నాన్నను స్వస్థపరచాడు. ఇప్పుడు ఆయన ఆరోగ్యం పొంది ఉద్యోగానికి వెళ్తున్నాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**16. నవ్య, జీడిమెట్ల:** నేను యు.పి.ఎఫ్. సంఘానికి వచ్చి ఆత్మీయంగా బలపడుతున్నాను. దేవుని యొద్దనుండి ఎన్నో మేళ్లు పొందుతున్నాను. అయితే నేను మూడు నెలలుగా ఉద్యోగముకొరకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాను, ఎంతో ఎదురుచూస్తున్నాను. యూట్యూబ్‌లో వర్తమానములు విని యు.పి.ఎఫ్. ఉపవాస ప్రార్థనలో పాల్గొని ప్రార్థించాను, ప్రార్థన విన్నపము తెలియజేశాను. అమ్మగారితో ప్రార్థన చేయించుకొన్నాను. దేవుడు నాకు చక్కని మార్గము చూపాడు. 3వ వారంలోనే మంచి ఉద్యోగము లభించింది. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి నా వందనములు.

**17. రూత్ నిశ్చల, కాచిగూడ:** నేను యు.పి.ఎఫ్.కు వచ్చి ఆత్మీయంగా బలపడి వ్యక్తిగతముగా కుటుంబముగా అనేక మేళ్లు పొందాను. నా భర్త విజయ్‌గారికి అకస్మాత్తుగా 28.08.2018న జ్వరం వచ్చింది. హైఫీవర్, 25 రోజులు గడచినా జ్వరం తీవ్రత ఎంతకీ తగ్గడం లేదు. ప్రతిరోజు జ్వరం ఎక్కువ అవుతుంది గాని తగ్గడం లేదు. సంఘములో ప్రార్థన విన్నపము తెలియజేశాను. సంఘము ప్రార్థించారు. అమ్మగారిని కలిసి విషయం చెబితే అమ్మగారు స్వస్థత ప్రార్థన చేసి "దహించు అగ్ని" అనే దేవుని నామమును వ్రాయమన్నారు. నేను వ్రాశాను, ఏ పనిలో ఉన్నా ఆ నామము ధ్యానిస్తూ ప్రార్థిస్తున్నాను. దేవుని కృపవలన అమ్మగారు ప్రార్థించిన మరుసటి రోజే అతని జ్వరము తగ్గిపోయింది. తర్వాత రోజునుండి జ్వరము ఇక రాలేదు. తర్వాత కుడి ప్రక్కటెముకలో నొప్పి అంటే ఏమైనా పట్టుకుందేమో అని అవి, ఇవి ఆయింట్‌మెంట్స్ పూశాము. 25 రోజులు ఏ డాక్టర్ అంటే ఆ డాక్టర్ దగ్గరికి వెళ్లాము. కోరంటీ హాస్పిటల్‌కుకూడా వెళ్లాము. వైరల్ ఫీవర్ అన్నారు. ఎన్ని పరీక్షలు చేసినా ఏమీ రాలేదు. 3 సార్లు మూడు వేర్వేరు డయాగ్నోసిస్ సెంటర్స్‌లో పరీక్షలు చేయించినా రిపోర్ట్‌లో ఏమీ రాలేదు. మంచి ఫిజిషియన్‌కి చూపించాము మాస్టర్ హెల్త్ చెకప్ అన్నారు. అందులో అన్నీ

నార్మల్ రిపోర్ట్స్ వచ్చాయి. కాని ఎక్స్‌రేలో మాత్రం లంగ్ (ఊపిరితిత్తి)లో ఫ్లూయిడ్ ఏర్పడిందని వచ్చింది. అతను మరో డాక్టర్‌ను సంప్రదించమన్నాడు. మేము రైల్వే హాస్పిటల్‌లో చూపించాము. వాళ్లు పరీక్షలు చేశారు. అమ్మగారు, పాస్టర్లు ప్రార్థించారు. 10 రోజులు హాస్పిటల్‌లో ఉన్నాడు. 9వ రోజు ఆదివారము –పరిస్థితి ఇలా ఉంది, ట్రీట్‌మెంట్ (చికిత్స) చేస్తున్నారని అమ్మగారికి చెప్పాను. అమ్మగారు భారంగా ప్రార్థించారు. 10వ రోజు సోమవారము నేను ఉద్యోగానికి వెళ్లి ఇంటికి వచ్చి హాస్పిటల్‌కి వెళ్దామనుకొన్నాను. ఉద్యోగంనుండి ఇంటికి వెళ్లేసరికి నా భర్త డిశ్చార్జ్ అయి ఇంట్లో ఉన్నాడు. నేను ఆశ్చర్యపోయాను. నిమోనియా, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ అన్నారు. నేను సాతాను ఎన్నో రకాలుగా శోధించినా, పరిస్థితులు ఎలా ఉన్నా దేవుడు అన్యాయస్థుడుకాదు, ఇంతవరకు నాకు ఏ అన్యాయము చేయలేదు, ఇకను చేయడు అని ప్రార్థించాను. అమ్మగారు, సంఘము, నేను చేసిన ప్రార్థన దేవుడు విని అపాయం, కీడు కొట్టివేసి నెమ్మది నిచ్చాడు. దేవునికే మహిమ కలుగునుగాక. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**18. పద్మ, రాంనగర్:** నేను యు.పి.ఎఫ్. సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటూ బలపడుచున్నాను. నా భర్తగారికి ఈ మధ్య ఉద్యోగములేక మేము ఎంతో ఇబ్బందిపడ్డాము. మాకు ఇద్దరు బాబులు. చాలా ఆర్థిక ఇబ్బంది ఎదుర్కొన్నాము. నేను నా భర్తగారి ఉద్యోగంకొరకు అమ్మగారితో ప్రార్థన చేయించుకొన్నాను. సంఘములో ప్రార్థన విన్నపము తెలియజేశాను. దేవుడు కృప చూపి నా భర్తగారికి మంచి ఉద్యోగము అనుగ్రహించాడు. దేవుని నామమునకే మహిమ కలుగునుగాక. అమ్మగారికి వందనములు.

**19. జె. సారంగపాణి:** నేను అగ్రికల్చరల్ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాను. నాకు ప్రమోషన్ రావాలంటే 3 సంవత్సరాల అనుభవం ఉండాలి. అయితే ఈ మధ్యలో దేవుడు ఒక జి.ఓ. (గవర్నమెంట్ ఆర్డర్) విడుదలగుటకు కృప చూపాడు. 2 సంవత్సరాల సర్వీస్ ఉన్నవారికి ప్రమోషన్ ఇవ్వవచ్చు అనే జి.ఓ. వచ్చింది. 5 జూన్ 2018న ప్రభుత్వం దాన్ని విడుదల చేసింది. వచ్చిన ఆ జి.ఓ. ప్రకారం నేను దానికి అర్హుడను కాని మా డైరెక్టర్ మేడం ఇస్తుందో, ఇవ్వదో అనే ఒక భయం ఉండేది. నేను యు.పి.ఎఫ్. ఆలయానికి వచ్చి ప్రార్థించుకొని వెళ్లి మా డైరెక్టర్ మేడంను అడిగినప్పుడు నాకు పర్మిషన్ ఇచ్చింది. 2018 జూలై 5 న నాకు ప్రమోషన్ వచ్చింది. ఆలాగు దేవుడు నా జీవితంలో ఈ గొప్ప కార్యమును చేశాడు. దానికై దేవునికే సమస్త మహిమ కలుగునుగాక. అమ్మగారికి మా వందనములు.

**20. మేరి:** నేను 2017 వ సంవత్సరమునుండి యు.పి.ఎఫ్. సంఘానికి వస్తున్నాను. దేవుడు మా కుటుంబములో ఎన్నో మేళ్లు జరిగించాడు. మా తమ్ముని కొడుకుకు 2018 జూన్‌లో యాక్సిడెంట్ జరిగింది. చనిపోయేంత ప్రమాదము జరిగింది. కాలు బాగా విరిగిపోయింది గాని దేవుడు అతన్ని మరణంనుండి తప్పించాడు. 16 సంవత్సరాల వయస్సు, కాలేజికి వెళ్తాడు. డాక్టర్లు అతనికి ఆపరేషన్ చేయాలన్నారు. అయితే ఆపరేషన్ చేస్తే అతనికి గుండెపోటు అయినా వస్తుంది, పక్షవాతం అయినా వస్తుంది, మతిస్థిమితం లేకండా (మెంటల్) అయినా అయిపోతాడు అని డాక్టర్లు అంటున్నారు. అబ్బాయి చక్కగా ఉంటాడు. నేను యు.పి.ఎఫ్. సంపూర్ణ రాత్రి ప్రార్థనకు క్రమంగా వస్తాను, అమ్మగారితో ప్రార్థన చేయించుకుంటాను. దేవా యాక్సిడెంట్‌లో అతని బ్రతికించావు, డాక్టర్లమో ఇలా చెబుతున్నారు. ఆపరేషన్ విజయవంతమైతే నేను సాక్ష్యము చెప్పుకుంటానని మ్రొక్కుకున్నాను. దేవుని కృపనుబట్టి అబ్బాయికి ఆపరేషన్ అయి ఇప్పుడు బాగున్నాడు. సంపూర్ణ రాత్రి ప్రార్థనకు వస్తే ఎంతో ఆశీర్వాదకరంగా ఇంట్లో సమాధానకరంగా ఉంది. టి.వి.లో అమ్మగారి జీవపు మాటలు కార్యక్రమము పెడితే అమ్మగారే మా ఇంటికి వచ్చిందా అన్నట్లు మందిరంలో చూసినట్టే అనిపిస్తుంది. నాకైతే ఎంతో సంతోషమౌతుంది. టి.వి.లో అమ్మగారు చెప్పే ప్రతిమాట ఆణిముత్యాల్లా మా గురించే చెబుతుంది. ప్రతిది నేర్చుకొని దేవునిలో ఎదుగుతూ బలపడుతున్నాను. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

## యు.పి.ఎఫ్. ఇతర సేవా కార్యక్రమాలు

- ☞ ప్రతి రోజు **"ఉదయకాల ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు
- ☞ ప్రతి ఆదివారము **"ప్రభాత ఆరాధన"** ఉదయము 6.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు.
  స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్, హైదరాబాద్ – 20.
- ☞ ప్రతి ఆదివారము **"ఇంగ్లిషు ఆరాధన"** సాయంత్రం 4.00గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు మరియు **"తెలుగు ఆరాధన"** సాయంత్రం 6.00గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
  స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్ – 500 044.
- ☞ ప్రతి ఆదివారము "సండే స్కూల్" ఉ॥ 7.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు. మరియు సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు (స్థలము : యు.పి.ఎఫ్. విలాసములో)
- ☞ ప్రతి సోమవారము "మెన్స్ ప్రేయర్ ఫెలోషిప్" సాయంత్రం 6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు.
- ☞ ప్రతి సోమవారము **"తల్లుల సహవాసము"** సా॥ 6 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
- ☞ ప్రతి మంగళవారము "ప్రార్థన కూడిక" ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1.00 గంట వరకు.
- ☞ ప్రతి బుధవారము "క్వయర్ ప్రాక్టీస్" సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు.
- ☞ ప్రతి గురువారము **"బైబిలుస్టడి"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు
- ☞ ప్రతి శుక్రవారము **"ఉపవాస ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ వరకు మరియు ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు మరియు సా॥ 5.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు. **రోగులకొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.**
- ☞ ప్రతి శనివారము **"వృద్ధుల సహవాసము"** ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు. **"యౌవనస్థుల సహవాసము"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
- ☞ ప్రతి నెల మొదటి శనివారము **"సేవకురాండ్ర సదస్సు"** ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు.యు.పి.ఎఫ్. రాంనగర్‌లో
- ☞ ప్రతి నెల రెండవ గురు, శుక్ర, శనివారము మూడు రోజులు **"ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు, ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు, సా॥ 5 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో జరుగును.
- ☞ ప్రతి నెల ఆఖరి బుధవారము **"సంపూర్ణ రాత్రి పార్థన"** రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
  **స్థలము: సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.**
- ☞ అవసరతల చొప్పున **గృహ కూడికలు, గృహ సందర్శనములు, రోగులకొరకు ప్రార్థనలు** జరుపబడును.

# పుస్తకములు & సి.డి. పరిచర్య

జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన ప్రసంగములు సి.డి. రూపములో మీకు అందుబాటులో ఉన్నవి. **యు.పి.ఎఫ్.** ఆఫీసులో మీకు లభ్యమగును.

పోస్టుద్వారా పుస్తకములు కావలసినవారు పుస్తకాల వెలతోపాటు పోస్టల్ ఛార్జీ అదనంగా యం.ఓ. ద్వారా పంపగలరు.

| | |
|---|---|
| **దేవుని వెయ్యి ఆదేశములు (1-300) (సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నా ప్రాణ ప్రియుడు (వి.సి.డి. & సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నూతన సంవత్సర తీర్మానములు (వి.సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **క్రిస్మస్ వేడుకలు (డి.వి.డి.)** | **వెల రూ. 30/-** |
| **కాపరి లక్షణములు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **తల్లులకు హెచ్చరికలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **విశ్వాసి యాత్ర కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **దేవుడు కోరునది (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **దేవుని వెయ్యి నామములు (MP3)** | **వెల రూ. 40/-** |
| **నిన్ను విడువను నిన్ను ఎడబాయను (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **నూతన సంవత్సరము - దిద్దుబాటు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **శుభకరమైన ఆనవాలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సిలువ ధ్యాన కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **నన్నాశ్రయించుడి, నన్నాశ్రయించినయెడల మీరు బ్రతుకుదురు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సంఘ పరిచర్యలో స్త్రీలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **మీరు లోకమునకు వెలుగైయున్నారు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **క్రొత్త మనస్సు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **పరలోక రాజ్యముయొక్క తాళపుచెవులు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **బలిపీఠంమీద నిత్యం అగ్ని మండుచుండవలెను... (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ప్రభువా! నాకు సహాయము చేయుము (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ఆయన సమస్తమును మనకు అనుగ్రహించును (సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ఈ నది ఎక్కడ పారును... (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **పక్షిరాజు విశ్వాసి (వి.సి.డి.)** | **వెల రూ. 50/-** |
| **స్త్రీలు మౌనముగా ఉండవలెనా? 1 & 2 (వి.సి.డి.)** | **వెల రూ. 50/-** |
| **ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను. (డి.వి.డి.)** | **వెల రూ. 50/-** |
| **హృదయపరీక్ష (MP3)** | **వెల రూ. 60/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని నామములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని వాగ్దానములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |

**ఈ క్రింది పుస్తకములు కావలసినవారు మా చిరునామాను సంప్రదించండి :**

| | |
|---|---|
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - II**<br>101-200 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - III**<br>201-300 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - IV**<br>301-400 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - V**<br>401-500 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VI**<br>501-600 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VII**<br>601-700 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VIII**<br>701-800 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - IX**<br>801-900 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - X**<br>901-1000 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి వాగ్దానములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - II**<br>101-200 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"హృదయ పరీక్ష"** 40 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 150/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - I** | **వెల రూ. 100/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - II** | **వెల రూ. 100/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - III** | **వెల రూ. 100/-** |
| **"విశ్వాసి యాత్ర కీర్తనలు"** (1000 పాటలు) | **వెల రూ. 150/-** |
| **"జీవపు మాటలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"దైవిక స్వస్థత" పుస్తకము** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 20/-** |
| **"నన్ను మలిచిన నా దేవుడు"**జాయ్ చెరియన్‌గారి అనుభవసాక్ష్యము(తెలుగు) | **వెల రూ.20/-** |
| **"పక్షిరాజు" పుస్తకము** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 20/-** |
| **"రహస్య పాపములు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"అమ్మ మాటలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"మండుచున్న కాగడ" పుస్తకము** (దేవుని పరిచర్యలో స్త్రీలు)(తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి నామములు" పుస్తకము** (ఇంగ్లీషు, తెలుగు&హిందీ) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి వాగ్దానములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి ఆదేశములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"నూతర సంవత్సర క్యాలెండరు"** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 60/-** |

**"నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును." - యోహాను 14:14**

## యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF) నిర్వహించు

# సంపూర్ణ రాత్రి ప్రార్థన

**అందరికీ ఆహ్వానము**

**తేది : 26 డిసెంబరు 2018 (బుధవారం)**
**సమయము : రా॥ 9 గం॥ల నుండి ఉ॥ 5 గం॥ల వరకు**

**స్థలము : సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్.**

RNI. No. APTEL 2007/24270



**మీకు మీ సెల్‌లో ప్రతి రోజు దేవుని వాక్యము కావలెనా?**

ప్రతి రోజు దేవుని వాగ్దానము SMS మీ సెల్‌ఫోన్‌లో పొందాలంటే ఈ ఫారమ్ పూర్తి చేసి ఈ దిగువ నున్న అడ్రస్ కు పంపండి. ఒక్క ఫారమ్ ఒక్క నెంబర్‌కే పరిమితం.

## యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిఫ్

UNITED PEOPLE'S FELLOWSHIP (UPF)

# 1-9-52/E/3, Ramnagar, Hyderabad - 500 020. Phone : **27624030/1**

Name / పేరు : ______________________

Address
చిరునామా : ______________________

______________________

______________________ PIN : | | | | | | |

Your Church Name
మీ సంఘము పేరు : ______________________

Mobile Number for SMS subscription / SMS సభ్యత్వం కొరకు సెల్ నంబర్

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

Date : ..............................................
Signature

ప్రార్థించండి!　**ప్రకటన**　సాక్ష్యమివ్వండి!

## యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

**1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్-20.**

**ఫోన్ : 040-27624030/31, 29704032**

**ప్రతి ఆదివారము**

## ఉదయకాల ఆరాధన

**ఉ॥ 6 గం॥ల నుండి 9 గం॥ల వరకు**

స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో

మరియు

## సాయంకాల ఆరాధనలు

**ఇంగ్లీష్ : సా॥ 4 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు**

**తెలుగు: సా॥ 6 గం॥ల నుండి రాత్రి గం॥ 8-30 ని॥ల వరకు**

స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్,
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్ - 500 044. తెలంగాణ.

**అందరికీ ఆహ్వానము**　**- జాయ్ చెరియన్**

**యు.పి.ఎఫ్. ఆధ్యాత్మిక టి.వి. కార్యక్రమము**

# "జీవపు మాటలు"

## కల్వరి ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 5.30 గం॥లకు మరియు ఉ॥ 10.00 గం॥లకు**

## రక్షణ ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు**

## శుభవార్త ఛానెల్‌లో

**ప్రతి రోజు సోమ నుండి శుక్రవారము వరకు ఉ॥ 8.00 గం॥లకు**

**ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు**

**ప్రతి శనివారము మ॥ 12.00 గం॥లకు**

## గాస్పెల్ ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు రా॥ 7.00 గం॥లకు**

## ఆరాధన ఛానెల్‌లో

**ప్రతి రోజు మ॥ 2.00 గం॥లకు**

జాయ్ చెరియన్ గారు దైవ వర్తమానమును అందించెదరు. వీక్షించి, దైవాశీర్వాదము పొందండి. ఈ కార్యక్రమము కొనసాగించుటకు ప్రార్థించండి, సహకరించండి.

ప్రభు సేవలో
– జాయ్ చెరియన్

మా చిరునామా :

## యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

**# 1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ కు ఎదురుగా ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి, మూడవ కుడి మలుపు, రాంనగర్, హైదరాబాద్-20.**

**ఫోన్ : 040-27624030 / 31, 29704032**

***VISIT US AT :***

***Email : joycherian@hotmail.com,***

**www. unitedpeoplesfellowship.org**

ఆడియో ద్వారా ప్రసంగాలు వినాలన్నా, దేవుని వెయ్యినామముల ప్రసంగములు మీరు ఇంగ్లీషు భాషలో చదువవలెనన్నా, మా వెబ్‌సైట్‌ను దర్శించండి

**www.unitedpeoplesfellowship.org**

**Owned, Edited, Printed & Published by : JOY CHERIAN, United People's Fellowship,
# 1-9-52/E/3, Opp. Ramnagar e-seva Gowtham High School Lane, Third Right Turn,
Ramnagar, Hyderabad - 500 020, (T.S.), INDIA. Ph : 040-27624030, 27624031**

Printed at : Sandhya Printing Works, # 1-7-1002/7/4/8, Ramnagar 'X' Road, Hyderabad - 500 020. Ph : 27619862